
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 19, ఆగస్టు 2025 16 పేజీలు



16వ పేజీలో..

## యూరియాను వ్యవసాయేతర పనులకు వాడితే చర్యలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



# కృష్ణమ్మ.. జల సవ్వడి

26 గేట్ల ద్వారా కొనసాగుతున్న కృష్ణమ్మ పరవళ్లు..

సాగర్ జలాశయానికి 3,31,699 క్యూసెక్కుల ఇన్ ఫ్లో..

585.80 అడుగుల వద్ద జలాశయం నీటి మట్టంనాగార్జునసాగర్...

**నాగార్జున సాగర్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** కృష్ణానది పరివాహక ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువనున్న జలాశయాలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాజెక్టులన్ని నిండి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు.సోమవారం సాయంత్రానికి శ్రీశైలం జలాశయం 9 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ మొత్తం 3,31,699 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు వచ్చి చేరుతుండటంతో ఎన్ఎస్పి అధికారులు 26 క్రస్ట్ గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.అందులో 8గేట్లను 10అడుగులు,18గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,51,182 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువనుండి వరద ప్రవాహం పెరగటంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 585.80 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 299.7430 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,826 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 6006 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 4949 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 2,93,663 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

2 లో..

# ఎన్నికల ఏర్పాట్లలో.. అధికారులు

- ఎన్నికల సిరా సీసాలు సైతం సిద్ధం
- కొనసాగుతున్న ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ
- ఈనెల 23న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం
- ఎన్నికలపై సీనియర్ నేతల అభిప్రాయ సేకరణ
- 42శాతం బీసీల రిజర్వేషన్ల అంశం తేలకపోతే కోర్టును గడువు కోరనున్న ప్రభుత్వం
- ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఆశావాహులు

## జిల్లా కేంద్రాలకు చేరిన బ్యాలెట్ బాక్సులు



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నిర్వహించేందుకు గాను అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. రాష్ట్ర హైకోర్టు మాత్రం సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ విషయమై ప్రభుత్వము ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వలేదు. ఈనెల 23 న రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరగనుంది.

2 లో..

# సెప్టెంబర్ 1 నుంచి కొత్తవారికీ రేషన్

- ఈసారి సన్న బియ్యం తో పాటు చేతి సంచి ఉచితం
- జిల్లాలో 24వేల4 31 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు
- పాత రేషన్ కార్డుల్లో అదనంగా లక్ష 2వేల 805 యూనిట్లు అదనంగా నమోదు




2 లో..

భువనగిరి, ప్రభాతవార్త

కొత్త రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపుల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది ఇందుకు సంబంధించిన రేషన్ బియ్యం సైతం అలాట్ మెంట్ చేస్తూ జిల్లా సివిల్ సప్లై శాఖ ఉత్తర్వులు జారీ చేసింది . యాదాద్రి భువనగిరి జిల్లాలో 24 వేల 431 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేయగా గతంలో రేషన్ కార్డులు పొందిన కుటుంబాల్లో 1 లక్ష 2,వేల ఐదు మంది లబ్ధిదారుల

# ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సమావేశంలో సీనియర్ నేతల అభిప్రాయాలను తీసుకొని మెజార్టీ నాయకుల సూచనల మేరకు ఎన్నికల నిర్వహణపై ఒక నిర్ణయానికి రానున్నారు. కానీ రాష్ట్ర ఎన్నికల సంఘం మాత్రం తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది. ఏర్పాట్లు అన్ని సిద్ధం చేసుకుని ఏ క్షణాన ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన పకడ్బందీగా ఎన్నికల నిర్వహించేందుకు సిద్ధమోతుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సులు ఇప్పటికే జిల్లా కేంద్రాలకు చేరాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్ట్రాంగ్ రూమ్ లో బ్యాలెట్ పెట్టెలను అధికారులు భద్రపరిచారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు చేరాయి. స్ట్రాంగ్ రూముల్లో బాక్సులను భద్రపరిచారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికాగానే ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలను సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాలను గుర్తించి కావలసిన సౌకర్యాలను కల్పించారు. ఎంపీటీసీ స్థానాల సర్దుబాటు ప్రక్రియ కూడా పూర్తి చేశారు. జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలు ఖరారు చేశారు. సూర్యాపేట జిల్లాలో 6,96,323 మంది ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 475 గ్రామపంచాయతీలు 23 జడ్పిటిసిలు 235 ఎంపీటీసీ స్థానాలు జిల్లాలో ఉన్నాయి. 4288 వార్డులు ఉన్నాయి. జిల్లాలోని 23 మండలాల వారీగా స్ట్రాంగ్ రూములు ఎన్నికల సామాగ్రి అందజేతకు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలు ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఖరారు చేసినట్లు తెలుస్తుంది. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన సిబ్బంది వివరాలు కూడా సిద్ధం చేశారు. నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు 33 జడ్పీటీసీలు, 353 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 10,128 వార్డులో ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు, 17 జెడ్పిటిసి లు, 178 ఎంపీటీసీలు స్థానాలు ఉన్నాయి.5052 వార్డులు ఉన్నాయి. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఎన్నికల్లో ఓట్లు వేసేటప్పుడు చేతి వేలికి గుర్తు పెడతారు. పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేసేటప్పుడు ఓటర్లకు సిరాచుక్కను వేలికి రాస్తారు. సిరా చుక్క పెట్టె సిరా సీసాలు జిల్లాలకు కేటాయించారు. ఈ సిరా సీసాలను తీసుకువెళ్లాలని పంచాయతీరాజ్ డైరెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాకు కేటాయించిన సిరా సీసాలను హైదరాబాదులోని ప్రింటింగ్ స్టేషనరీ విభాగం నుంచి సోమవారము తీసుకెళ్లేందుకు జెడ్పి అధికారులు వెళ్లినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సిరాసిసాలను వినియోగించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఓట్ల జాబితా మ్యాపింగ్ను అధికారులు పూర్తి చేశారు. గ్రామపంచాయతీలలో, వార్డు లలో మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టారు. కేంద్ర ఎన్నికల సంఘం ఖరారు చేసిన తాజా ఓటర్ల జాబితాను అనుసరించి స్థానిక ఎన్నికలకు ఓటర్ల జాబితా మ్యాపింగ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయాల్లో గ్రామపంచాయతీలు, వార్డుల వారీగా ఈ ప్రక్రియ చేపట్టారు. గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా ఖరారైన తర్వాత ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాల జాబితా రూపొందిస్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా జిల్లాల్లో అధికారులు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు జరుగుతాయా అనేది సందేహంగానే ఉంది. బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆర్డినెన్స్ అయిన తర్వాతే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈనెల 23న రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశము ఏర్పాటు చేసి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. బీసీ రిజర్వేషన్ల నిమిత్తం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి రాష్ట్రపతికి పంపినందున అందుకు కట్టుబడి ప్రభుత్వం ముందుకు సాగుతుంది. రాష్ట్రపతి ఆమోదం జరిగిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని విషయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకోనుంది. ఒకవేళ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ఆమోదంలో ఆలస్యం జరిగితే ఎన్నికల నిర్వహణకు మరికొంత గడువు ఇవ్వాలని కోర్టును ప్రభుత్వం కోరనుంది. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయని , నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల అవుతుందా అనిరాజకీయ పక్షాల నాయకులు ఎదురుచూస్తున్నారు. గ్రామాల్లో మాత్రం ఎన్నికల హడావుడి ప్రారంభమైంది.

# సెప్టెంబర్ 1 నుంచి కొత్తవారికీ రేషన్

**(మొదటి పేజీ తరువాయి..)**

యూనిట్లను పొందుపరిచారు . వీరందరికీ సెప్టెంబర్ నెలలో పంపిణీ జరిగే రేషన్ బియ్యంతో పంపిణీ జరగనుంది . ఇదిలా ఉంటే కొత్త రేష న్ కార్డుదారులతోపాటు,పాత కార్డుదారులకు కూడా సెప్టెంబర్ 1వ తేదీనుంచి ప్రజా పంపిణీ కేంద్రాల ద్వారా సన్నబియ్యం పంపిణీకిపౌరసరఫరాల శాఖ ఏర్పాట్లుచేస్తోంది. వర్షాకాలంలో పేదలు వరదలు, వర్షాలవల్ల రేషన్ తీసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని భావించిన కేంద్రం జూన్ నెలలో ఒకేసారిమూడు నెలల బియ్యం కోటాను పంపిణీచేయాలని నిర్ణయించి జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సరుకులను అందజేసింది. సెప్టెంబర్ నుంచి తిరిగి నెలవారీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని ప్రభుత్వంస్పష్టం చేసింది. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పచ్చ జెండా ఊపింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో జనవరి నెలలో 2,16,831 రేషన్ కార్డు ఉండగా అందులో ఆరు లక్షల 59 వేల 767 యూనిట్లు నమోదయి ఉన్నాయి .వీరందరికీ ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం చొప్పున 42 15.160 మెట్రిక్ టన్నులబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పంపిణీ జరిగేది . కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం పచ్చ జెండా ఊపడంతో ప్రస్తుతం జిల్లాలో 2,41,262 రేషన్ కార్డులకు చేరింది. జిల్లాలో మొత్తం 7,62,572 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం చొప్పున సెప్టెంబర్ నెలలో 4836. 367 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డులకు అదనంగా కుటుంబ సభ్యులను చేర్చినందుకు సెప్టెంబర్ నెలలో 621.27 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అదనంగా రేషన్ షాపులకు పంపిణీ జరుగుతుంది. ఈ మేరకు సెప్టెంబర్ నెల కోటాసన్న బియ్యం రాష్ట్రస్థాయి గోడౌన్స్ (స్టేజ్1) నుంచి మండల లెవల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్లకుపంపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది. బ్యాగుసోమవారం నుంచి ఈ ప్రక్రియను ముమ్మరంచేసింది..ఈ లెక్కన జిల్లాలోమొత్తం 515 చౌక ధరల దుకాణాల ద్వారారెండు లక్షల 41 వేల 262 రేషన్ కార్డుల గాను ఆహార భద్రతా పథకంకింద ఉచితంగా 4836.367మెట్రిక్ టన్నుల బియ్యం అందజేయనున్నారు.వచ్చే నెల 1 నుంచి పంపిణీ ఈసారి సన్న బియ్యంతోపాటుచేతిసంచిని ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది. బియ్యంతో పాటు చేతిసంచితెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా రేషన్తోపాటు ప్రభుత్వం ప్రత్యేకంగారూపొందించిన పర్యావరణ హితమైనచేతిసంచినిప్రభుత్వంఅందజేయనుంది.

**అమ్మ హస్త పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలి...**

ఇది ఇలా ఉండగా 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అమ్మ హస్తం పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకాన్ని తిరిగిపునరుద్దరించాలంటూ ప్రజల నుండి రోజురోజుకు డిమాండ్ పెరుగుతుంది. ఈ పథకం కింద రూ.185 ధరకు లభించే తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులనుప్రతి నెలా ఒక ప్యాకేజీలో సరఫరా జరిగింది. బహిరంగ మార్కెట్లోఈ ప్యాకేజీ ధర దాదాపు రూ.292 కావడంతో, ఈ పథకం ప్రతితెల్ల రేషన్ కార్డుదారునికి నెలకు రూ.107 రాయితీ లభించింది. పెరిగిన కార్డులకు సెప్టెంబర్ నుంచే రేషన్ ..పౌరసరఫరాల అధికారి రోజా రాణిపెరిగిన రేషన్ కార్డు లబ్ధిదారులకు సెప్టెంబర్ మొదటివారం నుంచి పంపిణీ జరిగే బియ్యం పంపిణీతో పంపిణీ జరుగుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి తెలిపారు . ఇందుకు సంబంధించిన బియ్యం నిల్వలను రేషన్షాపులకు పంపిణీ చేసే ప్రక్రియను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డులకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకమందికి రేషన్ కార్డులను మంజూరు చేసింది. యాదాద్రి జిల్లా పరిధిలోని అడ్డగూడూరు మండలంలో కొత్తగా 443 రేషన్ కార్డులు 2058 యూనిట్లు ,ఆలేరు మండలంలో 13 32 రేషన్ కార్డులు 5226 యూనిట్లు, అదే ఆత్మకూరు మండలంలో 984 రేషన్ కార్డులు మంజూరు కాగా అదనంగా 41 66 యూనిట్లు ,భువనగిరి మండలంలో 1407 రేషన్ కార్డు మంజూరు కాగా 6467 యూనిట్లు అదనంగా బోనగిరి అర్బన్ లో 1211 రేషన్ కార్డులు మంజూరు కాగా అదనంగా 6211 యూనిట్లు ,బీబీనగర్ మండలంలో 1289 రేషన్ కార్డులు మంజూరు కాగా 5872 అదనంగా యూనిట్లు ,బొమ్మలరామారం మండలంలో 1069 రేషన్ కార్డులు మంజూరు కాగా 4184 యూనిట్లు అదనంగా ,చౌటుప్పల్ మండలంలో 1449 రేషన్ కార్డులు మంజూరు కాగా 7519 అదనంగా యూనిట్లు ,గుండాల మండలంలో 852 రేషన్ కార్డులు మంజూరు కాగా 2978 అదనంగా యూనిట్లు, మోట కొండూరు మండలంలో 928 రేషన్ కార్డులు మంజూరు కాగా 36 60 అదనంగా యూనిట్లు, మోత్కూరు మండలంలో 1068 రేషన్ కార్డులు మంజూరు కాగా 44 66యూనిట్లుఅదనంగా ,

నారాయణపురం మండలంలో 1553 రేషన్ కార్డులు మంజూరు కాగా 4734 యూనిట్లు అదనంగా, పోచపల్లి మండలంలో 1588 రేషన్ కార్డులు మంజూరు కాగా 7513 యూనిట్లు అదనంగా, రాజాపేట మండలంలో 1442 రేషన్ కార్డులు కొత్తగా మంజూరు కాగా 5094 యూనిట్లు అదనంగా ,రామన్నపేట మండలంలో 1314 రేషన్ కార్డులు కొత్తగా మంజూరు కాగా 7939 యూనిట్లు అదనంగా, వలిగొండ మండలంలో 2661 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా 10, 042 యూనిట్లు అదనంగా, యాదగిరిగుట్ట మండలంలో 1943 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా అదనంగా 7044 యూనిట్లు పాత రేషన్ కార్డులో నమోదయ్యాయి. జిల్లా మొత్తంలో కొత్తగా 24431 రేషన్ కార్డులు మంజూరు కాగా పాత రేషన్ కార్డులో ఒక లక్ష రెండు వేల ఎనిమిది వందల ఐదు యూనిట్లు అదనంగా నమోదు అయ్యాయి.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, ఆగస్టు 18, ప్రభాతవార్త**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయాలని, అందరూ సమయపాలన పాటించాలని, దీనిని డిఆర్ఓ, కలెక్టరేట్ ఏఓ స్థాయిలో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు.జనవరి ఒకటి నుండి ఇప్పటి వరకు మున్సిపల్ కార్పోరేషన్ వద్ద 37, జిల్లా విద్యా శాఖ అధికారి వద్ద 28, సర్వే ల్యాండ్ రికార్డ్స్ 26, ఎన్.పి.డి.సి.ఎల్ 22, జి.జి.హెచ్. 17, వైద్య ఆరోగ్య శాఖ 8, పంచాయతీ రాజ్ శాఖ వద్ద 7 జిల్లా ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యాలయాలకు ప్రజా ప్రతినిధులు పంపే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో పని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలు అందించాలని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చమ్మ తన భర్త నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి తన పేరు మీద రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి తన కుమార్తెలు అడ్డుపడుతూ, వృద్ధాప్యంలో ఉన్న తనను ఇబ్బంది పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఖమ్మం నగరానికి చెందిన జోగుపర్తి వెంకమ్మ తన ఇద్దరు కుమారులపై గతంలో ఫిర్యాదు చేశానని, కలెక్టర్, ఫిబ్రవరి 2025 లో జారీ చేసిన ఆర్డర్ ను తన కుమారులు పాటించడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ, సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం కలెక్టర్ జారీ చేసిన అవార్డు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు.నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ (ఎన్.యూ.జే.డి.ఎస్.) ఖమ్మం డివిజన్ సెక్రటరీ ఎం. రామ్ ప్రసాద్ రావు, భారత తపాలా శాఖలో దామాషా ప్రకారం పని చేసే గ్రామీణ తపాల సేవకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏ.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూర్ మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి సర్వేష్ తనకు దివ్యాంగ ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన వేముల చంద్రకళ తాను ఆన్ లైన్ లో కొత్త కరెంట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నా ననీ, సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలి

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 18:*

పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లాలో పలు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారని, అందువలన ప్రజలు కుక్కలనుండి జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు .ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి ,మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రత్యేకించి అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో టాయిలెట్లు, పారిశుధ్యం పై ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. రామన్న 15 రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండి ఎవరు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసిన నేపథ్యంలో ఎరువుల కొరత లేకుండా చూడాలని చెప్పారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించి వివిధ ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయడమే కాకుండా, వాటి లబ్ధిని సకాలంలో



లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కాగా ఈ సోమవారం మొత్తం 69 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 32, రెవెన్యూ శాఖకు 37 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామోత్సవ్ క్రీడలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ కె సీతారామారావు, ఇన్చార్జి డిఆర్ఓ వై అశోక్ రెడ్డి ఆర్డీవోలు రమణారెడ్డి శ్రీదేవి డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# బోధనాభ్యాసన సామగ్రితో గుణాత్మక విద్య

*చింతపల్లి ఆగస్టు 18!!ప్రభాత వార్త :*



గుణాత్మక విద్యను అందించడంలో బోధనాభ్యాసన సామగ్రి దోహదం చేస్తుందని ఎంఈఓ నీరుడు అంజయ్య అన్నారు. సోమవారంమండల పరిధిలోని కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఆధ్వర్యంలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి ( టీఎల్ఎం) మేళా ఘనంగా నిర్వహించారు.ఈ మేళాలో మండలానికి చెందిన 34 పాఠశాలలు తమ ప్రతిభావంతమైన బోధన సామాగ్రిని ప్రదర్శన మేళా ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తరగతి గదుల్లో టీఎల్ఎం ఉపయోగించి వినూత్న బోధనా పద్ధతులను వాడడం వల్ల సత్ఫలితాలు వస్తాయని విన్నదానికంటే చేయడం ద్వారా నేర్చుకున్న అంశాలు విద్యార్థుల మదిలో ఎక్కువకాలం గుర్తుఉంటాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించడంలో బోధనాభ్యసన సామగ్రి పాత్ర కీలమైందన్నారు.వాటిలో 10 పాఠశాలలను ఎంపిక చేసి జిల్లా స్థాయి మేళాకు పంపించబడతాయని మండల విద్యాధికారి నిరుడు అంజయ్య తెలిపారు.మండల స్థాయి టిఎంఎల్ మేళా విజయవంతంగా నిర్వహించిన జిల్లా పరిషత్ కుర్మపల్లి పాఠశాల బృందానికి, అలాగే పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తున్న మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మచారి , చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మిస్ట్రెస్ రమావత్ లక్ష్మి, వీ.టి.నగర్ కాంప్లెక్స్ హెడ్మిస్ట్రెస్ మునిని కృష్ణమ్మ, వింజమూరు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ రావు , యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ , పి ఆర్ టి యు సెక్రటరీ శ్రీనివాస్, తపస్ అధ్యక్షులు వేణుగోపాల్, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్లు నారాయణ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, పద్మ , ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది నరేష్, సిఆర్పి సైదులు, లక్ష్మి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి

## ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి ఆగస్టు 18ప్రభాత వార్త :** యువత స్వయం కృషితో ఎదిగి పదిమందికి ఉపాధి కల్పించాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ సిమెంట్ స్టీల్ ట్రేడర్స్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. షాపు ప్రొప్రైటర్ శివ నాయక్ ఘన స్వాగతం పలికి ఎమ్మెల్యే ను సన్మానించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు స్వయం ఉపాధితో ఎదుగుతూ పలువురికి ఉపాధి చూయించడం అభినందనీయమన్నారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలో కాటమయ్య బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం ,జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకలు వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, కొండల్ యాదవ్, మాజీ కోఆప్షన్లు జహంగీర్, రియాజ్ పాషా,మార్కెట్ డైరెక్టర్ ముషావర్, చింతపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, మెండే వెంకటయ్య, శ్రీశైలం,గార్లపాటి వెంకటయ్య, పెద్దిరెడ్డి,శేఖర్, చెట్లపల్లి,ప్రసాద్ చిన్నకోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.....!!



**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 18** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణం లోని మెయిన్ సెంటర్ నందు చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించిన గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు,నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు, ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్ వార్డ్ కౌన్సిలర్, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్ అధ్యక్షులు, పాస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, వార్డు కౌన్సిలర్లు నాయ కులు, గౌడ సంఘ సభ్యులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు


# నందికొండ మున్సిపాలిటీ ఆరవ వార్డులో ఘనంగా వన భోజనాలు



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు: 18** నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ ఆరో వార్డుకు చెందిన, నందికొండ కాలనీ వాస్తవుల ఆధ్వర్యంలో, శ్రావణ మాసం, వనభోజనాల, పండుగను ఘనంగా నిర్వ హించారు, మహిళలు, అమ్మవారికి,బోనాలు సమర్పించి, కోడిపుంజులు, యాటపోతులతో, డప్పు వాయిద్యాలతో, అమ్మవారికి మొక్కులు, తీర్చుకున్నారు, సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, అందరూ కూడా అష్ట ఐశ్వర్య ఆరోగ్య సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, చిన్న గురవయ్య, ముసలయ్య, కనకయ్య, ప్రసాదు, నరేష్, నాగార్జున, నాగరాజు, ఏడుకొండలు,ముత్తయ్య,యాకోబు, సైదులు, విష్ణు, మురళి, మహిళలు,తదితరులు పాల్గొని పండగ ఘనంగా నిర్వహించారు,

# మా స్కూల్ రోడ్డు నిర్మించండి సారు

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన 4వ తరగతి విద్యార్థి జి రోహిత్



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 18** నందికొండ మున్సిపాలిటీ 4వ వార్డు ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ రోడ్డు కంకర తేలి గుంతలు పడి అస్తవ్యస్తంగా ఉందని కావున కొత్త సిసి రోడ్డు నిర్మించాలంటూ ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థి గొట్టిముక్కల రోహిత్ నందికొండ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశాడు. వివరాల్లోకి వెళితే నందికొండ మున్సిపాలిటీ 4వ వార్డు ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ రోడ్డు కంకర తేలి గుంతలు పడి అస్తవ్యస్తంగా మారింది, వర్షాకాలంలో నీరు గుంతల్లో చేరి విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు, ద్విచక్ర వాహనదారులు వెళ్లేటప్పుడు గుంతల్లో ఉన్న వర్షపు నీరు తమ స్కూల్ డ్రెస్సులపై, పుస్తకాలు మరియు ఒంటిపై పడి తాము అసహనానికి, అనారోగ్యానికి గురవుతున్నామని, తడిచిన బట్టలతో స్కూలుకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని, గుంతలలో నిలిచి ఉన్న నీరు వల్ల దోమలు చేరి సీజనల్ వ్యాధులకు తరచూ గురవుతున్నామని, కావున తమ బాధలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే సిసి రోడ్డును నిర్మించాలని నందికొండ మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన గొట్టిముక్కల రోహిత్ తండ్రి పేరు జి శివశంకరాచారి, వినూత్నంగా ఆలోచించి తన తండ్రి సహకారంతో నందికొండ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా ప్రజలందరికీ తెలియజేయబడునది ఏమనగా, రెయిస్ సిమెంట్స్ లిమిటెడ్ యూనిట్- 1, రామాపురం గ్రామం, మెల్లచెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణలోని తమ యూనిట్ విస్తరణకు గాను పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (MoEF&CC), భారత ప్రభుత్వం నుండి పర్యావరణ అనుమతి మంజూరైంది. ఈ విస్తరణలో క్లింకర్ ఉత్పత్తి సామర్థ్యం 1.0 MTPA నుండి 2.50 MTPA కు, సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 1.5 MTPA నుండి 3.80 MTPAకు మరియు WHRB పవర్ ప్లాంట్ సామర్థ్యం 5.0 MW నుండి 12.0 MWకు పెంచబడుతుంది.

2 %File No. IA-J-11011/152/2008-1A-II(IND-I), 34 14.08.2025 20?

పర్యావరణ అనుమతి ప్రతులు MoEF&CC వెబ్సైట్ లో మరియు స్థానిక అధికారుల కార్యాలయాలలో ప్రజల సూచనార్థం అందుబాటులో ఉన్నాయి.

స్థలం: రామాపురం, 18/08/2025

ఎ. సీతారామి రెడ్డి, జనరల్ మేనేజర్ (వర్క్స్), రెయిస్ సిమెంట్స్ లిమిటెడ్

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా ప్రజలందరికీ తెలియజేయబడునది ఏమనగా, రెయిస్ సిమెంట్స్ లిమిటెడ్ యూనిట్-1కు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (MoEF&CC), భారత ప్రభుత్వం నుండి పర్యావరణ అనుమతి మంజూరైంది. ఈ అనుమతి ప్రకారం లైమ్ స్టోన్ ఉత్పత్తి 1.6 MTPA (ROM) నుండి 3.94 MTPA (ROM) , 3.9475 (ROM 3.94 MTPA% + సాయిల్ 0.0075 MTPA) వరకు, 417.95 హెక్టార్ల గల మైనింగ్ లీజ్ ఏరియాలో, రేవూరు & మెల్లచెరువు గ్రామాలు, మెల్లచెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ లో జరగును.

File No. J-11015/152/2008-IA.II(M), 35 14.08.2025 2 5 .

పర్యావరణ అనుమతి ప్రతులు MoEF&CC వెబ్సైట్లో మరియు స్థానిక అధికారుల కార్యాలయాలలో ప్రజల సూచనార్థం అందుబాటులో ఉన్నాయి.

స్థలం: రామాపురం,
18/08/2025,
ఎ. సీతారామి రెడ్డి

## దెబ్బతిన్న రహదారులు

*నడిగూడెం, ఆగష్టు 18, ప్రభాతవార్త:*

వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల నుండి అలుగు పోశాయి. నడిగూడెంలో రెండు చెరువులు నిండి అలుగు పోయడంతో బిసి, ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. బస్టాండ్ వద్ద అలుగు సమీపంలో కంకర తేలి రహదారి దెబ్బతింది. వారం రోజులు గా రోజు వర్షం కురుస్తూనే ఉంది. ఏదో ఒక సమయంలో భారీ వర్షం పడడంతో చెరువులు అలుగు పోస్తున్నాయి. ప్రధానంగా ఎస్సి బీసీ కాలనీలో రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. మరమ్మతులు జరిపించాలని కాలనీలవాసులు కోరుతున్నారు. వరద నీరు తగ్గగానే మరమ్మతులు జరిపిస్తేనే రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోతుందని అంటున్నారు. మండలంలోని పలు గ్రామాల రహదారులు దెబ్బతిన్నాయి. గుంతలు పడ్డాయి. నడిగూడెం గ్రామపంచాయతీ వద్ద ప్రధాన రహదారిపై గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రి



వేళల్లో గుంతలు కనిపించక ద్విచక్ర వాహన చోదకులు కింద పడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నారాయణపురం గ్రామ రహదారి మరింత అద్వానంగా తయారైంది. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వరద తాకిడికి ఇసుకమేట వేసింది. రహదారులపైనే ఇసుకమేట వేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నడిగూడెం నుండి రత్నవరం వెళ్లే రహదారి కూడా గుంతలతో నిండిపోయింది. రహదారులకు మరమ్మతులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో బాల బడి

*నడిగూడెం, ఆగష్టు 18, ప్రభాతవార్త*

:అంగన్వాడీ కేంద్రాల్లో చేరిన చిన్నారులను ఆకట్టుకునేలా బాలబడి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పూర్వ ప్రాథమిక విద్య కోసం బాల బడి ప్రవేశపెట్టి ప్రత్యేక పాఠ్య ప్రణాళిక రూపొందించారు. కొత్త సిలబస్ అమలు చేస్తున్నారు. పూర్వ ప్రాథమిక విద్య సమర్థవంతంగా నిర్వహించేందుకు గాను ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కరదీపికలు పంపిణీ చేశారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులు సులభంగా అర్థం చేసుకునేందుకుగాను ప్రియదర్శిని పుస్తకాలను పంపిణీ చేశారు. నూతన పాఠ్యాంశాలు, కొత్త అంశాలను ప్రియదర్శిని పుస్తకాలలో పొందుపరిచారు. గత సంవత్సరం తంగేడు పువ్వు పేరుతో పుస్తకాలు పంపిణీ చేయగా ఆశించిన ఫలితాలు రాలేదు. ప్రస్తుతం ప్రియదర్శిని పుస్తకాలతో చిన్నారుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఐదు ఐ సి డి ఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. 1209 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులు18,066 ఉన్నారు. సత్ఫలితాలను సాధించేందుకుగాను నూతన కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. నూతన సిలబస్ ద్వారా విద్యార్థులకు విజ్ఞానము పెంపొందడంతో పాటు భవిష్యత్తు బాగుంటుందని అధికారులు పేర్కొన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన చేసి భాష పై పట్టు సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీసీతాలమ్మ, మడేలేశ్వర, పోతురాజు స్వాముల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

*మునగాల ఆగష్టు18 ప్రభాతవార్త*

మునగాల మండల కేంద్రంలోని చెరువుగట్టు నందు మునగాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మడేలేశ్వర స్వామి దేవాలయం లో మూడవరోజు సోమవారం శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర పోతురాజుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ గర్భగుడిలో గ్రామ పురోహితులు వారణాసి బుచ్చి రామయ్య శాస్త్రి, వారణాసి కిషోర్ శాస్త్రిల ఆధ్వర్యంలో పలువురు పురోహితులు శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర పోతురాజుల విగ్రహాలను సుముహూర్త కాలంలో, వేదమంత్రాలతో సన్నాయి మేళతాళాల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత వైబోపేతంగా చేశారు.అనంతరం గ్రామంలోని రజకులు దేవాలయం నందు శ్రీ సీతాలమ్మ,మడేలేశ్వర, పోతురాజు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న చాకలి ఐలమ్మ మనవడు మనవరాలుమండల కేంద్రంలో గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం విగ్రహ ప్రతిష్టాపన అనంతరం తెలంగాణ సాయుధ పోరాట



వీరనారి చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల సంపత్, మనవరాలు చిట్యాల శ్వేత దర్శించుకుని మడేలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులు ఐక్యతతో నూతనంగా మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించడం అభినందనీయం అన్నారు. నిర్మించి గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తూ నేడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం ఈ కార్యక్రమానికి తాము హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతాలమ్మ,మడేలేశ్వర స్వామి విగ్రహాల దాత రజక రత్న కందకట్ల. శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు తంగెళ్ల నాగేశ్వరరావు, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా పుణ్య కార్యం

*మునగాల ఆగష్టు18 ప్రభాతవార్త*

అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా పుణ్య కార్యం అని, పండుగలు ఉత్సవాలు జాతరల సందర్భంగా అలాంటి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని స్థానిక చెరువు గట్టు నందు మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల సందర్భంగా మునగాల గ్రామానికి చెందిన ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు తొంగంటి వేలాద్రి హైమావతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరం ఎదుటివారి ఆకలి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు.దేవాలయ ఉత్సవాల సందర్భంగా 1500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన తొగంటి వేలాద్రి హైమావతి



దంపతులను మడేలేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, దేవాలయ విగ్రహాల దాత కందకట్ల శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు, తంగేళ్ల నాగేశ్వరరావు, ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు రజక సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెం చుకోవాలి

*ఐనవోలు,ప్రభాతవార్త*

మారుతున్న కాలానికి అనుగు ణంగా విద్యార్థులు నైపుణ్యా న్ని పెంపొందించుకోవాలని వా గ్దేవి విద్యసంస్థల సంయుక్త కా ర్యదర్శి డాక్టర్ సి.సత్యపాల్ రెడ్డి సూచించారు.సోమవారం బొల్లి కుంట సమీపంలో గల వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ లో బీటెక్ ప్రథమ సంవత్సరం వి ద్యార్థుల ఓరియంటేషన్ కార్య క్రమాన్ని విజయవంతంగా ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాగ్దేవి విద్య సంస్థల సంయుక్త కార్యదర్శి డాక్టర్ సత్యపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు.వాగ్దేవి విద్యా సం స్థల్లో అందిస్తున్న ఆధునిక సౌక ర్యాలు, ప్రాజెక్ట్స్,పరిశోధన,సా ఫ్ట్ స్కిల్ శి క్షణను వినియోగిం చుకొని మంచి విజ్ఞానం,నైపు ణ్యం,విలువలు,పరిశ్రమ అను సంధానం పరంగా మెరుగుప డాలని విద్యార్థులకు సూచిం చారు.సాంస్కృతిక ప్రదర్శన లు,ఇంట రాక్టివ్స్ స్టేష న్స్ కౌన్సి లింగ్ సెష న్స్ తో కార్యక్రమం వి జయ వంతంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ప్రకాష్,డాక్ట ర్ ఎండి ముస్తాక్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.తిరుపతి రావు, డీన్ డాక్టర్ ఎం. శశిధర్, బీటెక్ ప్రథమ సంవత్సర ఇంచా ర్జ్ డాక్టర్ కే.రాజేష్ కన్నా,విభాధిపతులు,అధ్యాపకుల బృందం,విద్యార్థులు,తల్లి దండ్రులు తదితరులు పాల్గొ న్నారు.




## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, ఆగష్టు 18, ప్రభాతవార్త:*



నడిగూడెం మండల కేంద్రంలో వర్షపు నీటికి గురైన కాలనీలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని త్రిపు రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద తెలిపారు. ఈ క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను తినాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్న ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఆరోగ్య శిబిరంలో బిపి,షుగర్ ఉన్నవారికి జలుబు ఉన్న వారికి మాత్రలు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, పబ్లిక్ హెల్త్ నర్స్ కేజీయ, సూపర్వైజర్ విజయకుమార్, ఏఎన్ఎంలు సుజాత, రాధ ఆశాలు లక్ష్మీ ్మ సునీత శ్రీ లక్ష్మీ ్మ సైదమ్మ పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహ ధ్వంసం అమానుషం

*నడిగూడెం, ఆగష్టు 18, ప్రభాతవార్త:*

నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహము ధ్వంసం చేయటం అమానుషమని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న అన్నారు. విగ్రహ ధ్వంసాన్ని తీవ్రంగా ఖండించారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక వహించి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అప్రజాస్వామికమన్నారు. విగ్రహ ద్వంసానికి పాల్పడిన దుండగులను గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విగ్రహాన్ని పునరుద్ధరించాలని కోరారు.

## గాంధీ విగ్రహద్వంసం అప్రజా స్వామికం

*కోదాడ, ఆగష్టు 18, ప్రభాతవార్త:*

నాగర్ కర్నూలు జిల్లా వనపర్తి పట్టణంలోని గాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం అప్రజాస్వామీకమని, అమానవీయమని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. సత్యం, ధర్మం, అహింస ఆయుధాలుగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు దాస్య శంఖలాల నుండి భారతమాత చెర విడిపించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. ఈ అమానవీయ ఘటనను సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సంబంధిత అధికారులు దుండగులను తక్షణమే గుర్తించి, వారిని కఠినంగా శిక్షి ంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ, ఆగష్టు 18, ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తమ్మర ప్రభుత్వ పాఠశాలలో ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మనవడి జన్మదినం సందర్భంగా పేద విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు చాలామంది నేడు గొప్ప ప్రయోజకులు అయ్యారని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కూడా సామాజిక సేవలో భాగంగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బోల్లు రాంబాబు, కార్యదర్శి కే విద్యాసాగర్ రావు, స్టేట్ కౌన్సిలర్ జగన్ మోహన్ రావు, రఘువర ప్రసాద్, గడ్డం నరసయ్య, హరిబాబు, ఖలీల్ అహ్మద్, శ్యాంసుందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

తుర్కపల్లి,ఆగస్టు 18 ప్రభాత వార్త :



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల చౌరస్తా లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గౌడన్న లు అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా కొక్కొండ లింగయ్య గౌడ్ మాట్లాడుతూ రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేని దన్నారు. పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, గౌడ సంఘం సభ్యులు కొండం నాగరాజు గౌడ్,కే.నర్సింహులు గౌడ్, పి నర్సింహులు, రాజు, పోచయ్య , భాను, కైలాసం,కర్రే ఉపేందర్ ,నారా నాగరాజు, నారా బిక్షపతి , పెద్దోళ్ల చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి రోటరీ క్లబ్ సేవలు అమోఘం : డి. ఈ. ఓ.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దూది వెంకటాపురం విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

రాజాపేట ,ఆగస్టు 18, ప్రభాతవార్త:



రాజాపేట మండలం దూది వెంకటాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం భువనగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థినిలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్. విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా విద్యా శాఖాధికారి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను దాతల ద్వారా పొందిన సౌకర్యాలను వినియోగించుకొని ప్రతిరోజు పాఠశాలకు హాజరవ్వాలని సూచించారు. రోటరీ క్లబ్ గవర్నర్ రామ్ ప్రసాద్ సుదీర్ఘ ఉపన్యాసం ఇస్తూ రోటరీ క్లబ్ ద్వారా అందించిన విస్తృత సేవలను వివరించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరి ఇలాంటి పాఠశాలలో పేద విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రోటరి క్లబ్, భువనగిరి అధ్యక్షులు పి.ఆగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో అవసరం ఉన్న విద్యార్థులకు రోటరీ క్లబ్ ద్వారా అవసరాలు తీరుస్తామని తెలియజేశారు. రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి టి. వెంకట నారాయణ ప్రసంగిస్తూ విద్యార్థులకు ఇచ్చిన సైకిళ్ళను సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. రాజాపేట ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలకు బెంచెస్ అందించాలని రోటరీ క్లబ్ వాళ్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్, బండారు శ్రీనివాసరావు లు పాల్గొని తమ సందేశాలను ఇచ్చారు.గత సంవత్సరం ఏడుగురికి,ఈ సంవత్సరం 15 మందికి సైకిళ్లు ఇచ్చినందుకు రోటరీ క్లబ్ భువనగిరి వారికి ప్రధానోధ్యాయిని ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులు నరసింహచారి, వెంకటేశ్వర్లు, రవీందర్, శ్రీనివాస్, ఎలందర్ రెడ్డి, కనకయ్య, మధు, మోనిక విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు జిల్లా విద్యాధికారి అన్ని తరగతులలో బోధనను పరిశీలించారు. వంటగదిని,, వంటపాత్రలను కూరగాయలను కూడా పరిశీలించారు. సంతోషం వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి ,వారి దినచర్య, ఆశయాలు గురించి అడిగి,వారికి సూచనలు ఇచ్చారు. సైకిళ్ల దాత సినిగన బోయిన నరసింహ యాదవ్ కు పాఠశాల తరఫున చేసి కృతజ్ఞతలు తెలిపారు.డి ఈ ఓ కి, రామ్ ప్రసాద్ కి పాఠశాల తరపున ఆత్మీయ సన్మానాలు చేశారు.

## ఉచితంగా సిమెంటు బస్తాలు పంపిణీ

ఆలేరు ,ఆగస్టు 18, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు ను త్వరగా గతిన పూర్తి చేయాలని లక్ష్యంతో ఆలేరు మండలం కొల్లూరు గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల 17 మంది లబ్ధిదారులకు పది బస్తాల సిమెంటును టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముందంజలో ఉండాలని లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేస్తున్నానని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేశ్ యాదవ్, కొల్లూరు మాజీ సర్పంచులు పిల్లలమర్రి శంకరయ్య, గాజుల నరసయ్య, దారా బాలస్వామి, గాజుల బాలరాజ్, ముద్దపాక గణేష్, బీస్ కిష్టయ్య, కాన్రాజ్ సురేష్, శివరాత్రి ఉప్పలయ్య, అన్నపురెడ్డి ఉదయ్, కోటగిరి బాబు, రాజశేఖర్, బారపాటి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను అందజేసిన సింగారం యువకులు

రాజాపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త:



రాజాపేట మండలం సింగారం గ్రామంలోని రెండు పాఠశాలలోని విద్యార్థులకు యువత మధ్యాహ్న భోజన ప్లేట్లను సోమవారం అందజేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలోనీ విద్యార్థినీ,విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం చేయుటకు ప్లేట్లను సింగారం గ్రామంలోని సేవాభావం గల యువకులు షేక్ షాదుల్ బాబా, పోచంపల్లి సుధాకర్, జోగు యాదగిరి ల సహకారంతో150 మంది విద్యార్థులకు ప్లేట్లను సుమారు 16,000 రూపాయల విలువ గలవి బహుకరించారు. వారికి ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్. రఫీద్దీన్, తాడెం కిషన్, కటికల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

రాజాపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త:



రాజపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గ 375 వ, జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజాపేట లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కేజీకేఎస్ కలుగుత కార్మిక సంఘ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ నెంబర్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షులు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న ఫోటోకు పూలమాల వేసి ఆయన చరిత్ర వివరించారు. తెలంగాణ భగత్ సింగ్ గా అభివర్ణించారు.

## రాజాపేట లో సత్య సాయి ప్రేమ మందిరం కడప పూజ

రాజాపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన రాజాపేట లో శ్రీ సత్య సాయి ప్రేమ మందిరం భవన నిర్మాణంలో భాగంగా సోమవారం సింహద్వారం కడప ఏర్పాటు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించగా సత్యసాయి డివోటీస్, వివిధ ప్రాంతాలలోని సేవా సమితి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సింహద్వారం ఏర్పాటు కడప పూజ అనంతరం మందిరంలో సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక పూజలు భజన కార్యక్రమం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

మోటకొండూర్ ఆగస్టు 18 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను గౌడ్ సంఘం అధ్యక్షులు గాజుల బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శం అని ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడ్డారని భవిష్యత్తు తరాలకు సర్వాయి పాపన్న స్ఫూర్తి గాథలు తెలియజేయాలని అన్నారు కార్యక్రమంలో పచ్చిమట్ల మదార్ గౌడ్ ,డైరెక్టర్ తండా పాండు రంగయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్,సంఘం ప్రధాన కార్యదర్శి వంగాల స్వామి గౌడ్, కార్యవర్గ సభ్యులు గాధగాని నర్సింహా గౌడ్,పెద్ద గౌడ్ గడ్డం అంజయ్య గౌడ్,వంగాల పెద్ద మల్లేష్ గౌడ్,తండా నారాయణ గౌడ్,వంగాల మల్లేష్ గౌడ్,పంతంగి ఉదయ్ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

తుర్కపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జనహిత సేవా ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యునైటెడ్ రూట్స్ సంస్థ ఉద్యోగులు నిషిత, మీనా లు విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీశైలం, కళాసికం బానులత లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువుకుంటున్న విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవ ట్రస్ట్ ప్రముఖులు నరసింహామూర్తి, కళాసికం సరిత, ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి

చండూరు,18ఆగస్టు,ప్రభాతవార్త:



చండూరుమున్సిపల్ కేంద్రంలో బిజెపి పట్టణఅధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి సందర్భంగా సోమవారం పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ 17వ శతాబ్దంలో మొఘలులు,జమీందారుల నిరంకుశ పాలనపై సవాల్‌విసిరిన పాపన్న చిన్నగెరిల్లా సైన్యంతో మొదట వరంగల్‌కోటను జయించారని, 1708లో దుర్బేధ్యమైన భువనగిరికోటపై దండెత్తారని,తన అసాధారణ యుద్ధంతో సుబేదార్లను మట్టికరిపించి గోల్కొండ కోటపై జెండా ఎగువేసి బహుజన రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యుడు భూతరాజు శ్రీహరి,సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజ నేయులు, సీనియర్ నాయకులు సముద్రాల వెంకన్న,సామ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు కోమటి ఓంకారం,పల్లెగోని చంద్రమౌళి,తోకల రవీందర్, మండల ఓబిసిమోర్చా అధ్యక్షుడు మాదగోని వెంకన్న,బూతు అధ్యక్షుడు బోయపల్లి కిరణ్,పాలకూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గౌడసంఘం ఆధ్వర్యంలో పాపనన గౌడ్ జయంతి వేడుకలు

చండూరురూరల్,18ఆగస్టు,ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా చండూరు గౌడసంఘం అధ్యక్షుడు బోడ లవ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గౌడసంఘం నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప బోనాలు

గట్టుప్పల్,18ఆగస్టు,ప్రభాతవార్త:



గట్టుప్పల్ మండల కేంద్రంతోపాటు తెరట్‌పల్లి గ్రామంలో సోమవారం బీరప్ప బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంప్రదాయ పండుగలలో భాగమైన బీరప్పబోనాలు సామాజిక సమైక్యతకు, గ్రామాభివృద్ధి, ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు.గ్రామప్రజల సహ కారంతో పండుగను విజయ వంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభి నందించారు. బోనాల ఉత్సవాల్లో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు క్యామ మల్లేష్,మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, కురుమ యువచైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కుండే వెంకటేశం,మాజీ వైస్ ఎంపిపి అవ్వారి శ్రీనివాస్,గట్టుప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు సత్యయ్యతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

## గౌడసంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

**చండూరురూరల్,18ఆగస్టు,ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా చండూరు గౌడసంఘం అధ్యక్షుడు బోడ లవకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గౌడసంఘం నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంతంపేట గ్రామశాఖ అధ్యక్షుడిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

....ప్రభుత్వ సింటెక్స్ ట్యాంకును స్వంత అవసరాలకు వినియోగిస్తున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు

..అంతంపేట గ్రామ యువకుల ఫిర్యాదు



**గట్టుప్పల్,18ఆగష్టు,ప్రభాతవార్త:** నల్లగొండజిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా నర్సరీకోసం ప్రభుత్వం మంజూరు చేసిన 2 సింటెక్స్ వాటర్ ట్యాంకుల్లో ఒకదాన్ని గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు దాసరి అయిలయ్య తన వ్యవసాయ పనులకోసం వినియోగిస్తున్నాడని గ్రామస్తులు ఆరో పించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నర్సరీకోసం కేటాయించిన రెండు సింటెక్స్ ట్యాంకుల్లో ఒకదానిని మాత్రమే నర్సరీలో వినియోగిస్తుండగా,మరో ట్యాంకును అయిలయ్య తన వ్యక్తిగత వ్యవసాయ అవసరాలకు తీసుకెళ్లి వాడుతున్నట్లు తెలిపారు.ఈ విషయాన్ని ప్రశ్నించిన గ్రామస్తులను "మాది అధికార పార్టీ,మీ అంతు చూస్తా" అంటూ బెదిరించాడని గ్రామస్తులు ఆరోపించారు.ఈ ఘటనపై గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ వస్తువులను వ్యక్తిగత అవసరాలకు వినియోగించిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి అయిలయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని యువకులు కోరారు. సింటెక్స్ ట్యాంకును తిరిగి రికవరీచేసి ప్రభుత్వ నర్సరీ అవసరాల కొరకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు.

## నేడు గట్టుప్పల్ రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమం

గట్టుప్పల్,18ఆగస్టు,ప్రభాతవార్త:

గట్టుప్పల్ రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమం మంగళవారం ఉదయం 10గంటలనుండి 11:30 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించ బడుతుందని, కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులతో ప్రత్యక్ష ప్రసారంద్వారా ముఖాముఖి చర్చ జరుపుతారని వ్యవసాయ అధికారులు తెలిపారు.పాత ముదురు మిమిడితోటలకు కొత్త జీవం,పునరుద్ధరణ విధానం,వాతావరణ సమాచారం,సాంకేతిక వ్యవసాయంలో డ్రోన్ వినియోగ పద్ధతులపై చర్చించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంద్వారా రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,వాతావరణ పరిస్థితులపై తాజా సమాచారం,పండ్ల తోటలకు సంబంధించిన శాస్త్రీయ సూచనలు పొందే అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణపనులను వెంటనే ప్రారంభించాలి

...బిజెపినాయకుల డిమాండ్

**చండూరు,18ఆగస్టు,ప్రభాతవార్త:** రెండు సంవత్సరాల క్రితం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ప్రారంభించి,అసంపూర్తిగా పనులను ఆపివేయడంవల్ల నిర్మాణ ప్రాంతంలో అసాంఘటిత కార్యక్రమాలకు అడ్డాగా మారిందని, పశువులకు, పందులు, కుక్కలకు నిలయంగా మారిందని అసంపూర్తిగా ఉన్న నిర్మాణపనులను వెంటనే ప్రారంభించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తూ సోమవారం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్‌లో వినతి ప్రతం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్‌సభ్యులు భూతరాజు శ్రీహరి,సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేర్ల గణేష్,జిల్లా నాయకుడు సముద్రాల వెంకటేశం,జిల్లా కిసాన్‌మోర్చా కార్యదర్శి సామ వెంకటరెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు,జిల్లా నాయకులు కళ్లెం సురేందర్‌రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి,సోమ శంకర్, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం,చేనగోని శేఖర్,పల్లగోని చంద్రమౌళి,పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్,దోటి కిరణ్,పార్టీ కార్యదర్శులు వీరమల్ల రామ్‌శెట్టి,మర్రి నగేష్,బూత్ అధ్యక్షులు తోకల రవీందర్,చిట్టిపోల వెంకటేశం,బోయపల్లి కిరణ్,పున్న అరుణోదయ,దోటి నరేష్,నకిరేకంటి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు వార్త

## మర్రిగూడలో సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు

మర్రిగూడ,18ఆగస్టు,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని మండల9 గౌడసంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నాడు పెత్తందారులు,భూస్వాముల నిరంకుశ పాలనపై తిరగబడి గోల్కొండ కోటను ఏలిన ఏకైక బహుజన చక్రవర్తిగా పాపన్నగౌడ్‌ను గౌడసంఘం నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల గౌడసంఘం అధ్యక్షుడు పందుల రాములుగౌడ్, కుక్కదం ముత్యాలుగౌడ్, ముద్దం నర్సింహగౌడ్,నల్ల యాదయ్య గౌడ్, జమ్ముల వెంకటేష్‌గౌడ్, కేశవులుగౌడ్, రవి, నిరంజన్‌గౌడ్, కట్కూరి వెంకటేష్‌గౌడ్, రావుల రాములుగౌడ్, చెరుకు శ్రీరాములుగౌడ్, గునగంటి యాదయ్యగౌడ్, కొంపెల్లి నాగరాజుగౌడ్, పందుల యాదయ్య గౌడ్, రేణుక వెంకన్నగౌడ్,శ్రీరాములుగౌడ్,వీరమల్ల లోకేష్‌గౌడ్, మల్లేష్ గౌడ్, లింగం గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మేతరి శంకర్,బుర్గ నాగరాజు, పగడాల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

**ఎంపిడివో కార్యాలయంలో:** మర్రిగూడ ఎంపిడివో కార్యాలయంలో సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఆయన



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తున్న సందర్భంగా మర్రిగూడ ఎంపిడివో ఆఫీస్‌లో అధికారుల కూడా పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం పట్ల గౌడసంఘం సభ్యులు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మున్నయ్య, సూపర్వైజర్‌తో సహా సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొండమల్లేపల్లి,18ఆగస్టు,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాం డెంట్ కట్ట వెంకటరెడ్డి శిరీష దంపతుల కుమారులు శ్రీయాన్స్‌రెడ్డి, దేవాన్స్‌రెడ్డిల పట్టు వస్త్రాలంకరణ వేడుక సోమవారం మండల కేంద్రం



లోని కెఎంఆర్ గార్డెన్స్ జరిగింది. ఈ వేడుకలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్,మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్య క్రమంలో ఆలయచైర్మన్ నాయిని మాధవరెడ్డి,పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ.సిరాజ్‌ఖాన్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గంధం నరేష్,మాజీ జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్,నీలం శ్రీనివాస్‌యాదవ్, బక్కులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యుద్ధవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

కట్టంగూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త,

బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని సోమవారం మండల కేంద్రమైన కట్టంగూరులోని కురుమర్తి రోడ్డులో గల శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, గౌడ ఉద్యోగుల ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు ఎరుకల సత్తయ్య మాట్లాడుతూ మొట్టమొదట తెలంగాణ యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పలువురు గౌడ సంఘం నాయకులు,గౌడ ఉద్యోగులు, యువజ న సంఘాల నాయకులు, గౌడ యూత్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా పాపన్న గౌడ్ సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న రిటైర్డ్ టీచర్, ఎరుకల సత్తయ్య మాట్లాడుతూ కాకతీయుల పాలన అంతమై 300 ఏండ్ల తర్వాత క్రి:శ 1650 నుంచి 1709 వరకు పాపన్న ప్రస్తావం కొనసాగిందన్నారు. పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బహుజన రాజ్యాధికారం కోసం కలిసి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యా యులు యరకల రవికుమార్, గౌడ యువజన పట్టణ అధ్యక్షులు కానుగు శ్రీను, నాయకులు ఐతగోని సైదులు, బుడిగె సైదులు,



వడ్లకొండ అశోక్ గౌడ్,గాదగోని వెంకన్న గౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్, సిగ శ్రీను, డాక్టర్ పొడిచేటి కిరణ్ కుమార్ గౌడ్, గ్రామ పంచాయతీ ఉద్యోగులు యరకల సత్తయ్య, కానుగు వెంకన్న, యువజన సంఘం నాయకులు ఐతగోని శివ, ఐతగోని నవీన్, పోగుల యాదగిరి, పోగుల తిరుమల్లేష్, పోగుల సోములు, పోగుల అంజయ్య, యరకల మల్లేష్, లక్ష్మినారాయణ, కొంపెల్లి సైదులు, ఐతగోని నాగయ్య, చంద్రయ్య, వెంకన్న, దోరేపెల్లి శ్రీను, యాదగిరి, యర్కల విజయ్, అంతటి సతీష్, నరేష్, పలాస సందీప్,. శేఖర్, కానుగు సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యను బోధించే సమయంలో టి ఎల్ ఎం ముఖ్యపాత్ర వహిస్తుంది

చిట్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించే సమయంలో బోధన అభ్యాస సామాగ్రి టి ఎల్ ఎం ముఖ్యపాత్ర వహిస్తుందని మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్ అన్నారు. సోమవారం మండల స్థాయి టి ఎల్ ఎం మేలను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సందర్భంగా ప్రాథమిక ప్రాథాన్కున్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తాము తయారుచేసిన టి ఎల్ ఎం లను ప్రదర్శించారు. మండల స్థాయిలో 10 ఉత్తమ టి ఎల్ ఎన్ తయారుచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను జిల్లా స్థాయికి ఎంపి చేశారు. వెలిమినేడు ఎంపీపీ ఎస్ నుండి యన్.విజయలక్ష్మి, యం.చంద్రకళ, చిట్యాల ఎంపీపీ ఎస్ నుండి వై.సరిత, యస్.సతీష్ కుమార్, వనిపాకల ఎంపీపీ ఎస్ నుండి టి.భాగ్యలక్ష్మి, చిన్నకాపర్తి నుండి యం. ధనలక్ష్మి, ఎంపీపీ ఎస్సీ కాలనీ చిన్నకాపర్తి నుండి రెహానా కౌసర్, పిట్టంపల్లి ఎంపియుపిఎస్ నుండి సిహెచ్. దయాకర్, ఎంపీపీ ఎస్ ఉర్దూ మీడియం నుండి జాబీన్ సుల్తాన, భవిత సెంటర్ చిట్యాల నుండి ఏ.గీత లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనయ చారి, లూఖేందర్ రెడ్డి, కైసర్ సబీహా, రాంభూపాల్, అంబటి సత్తయ్య, బాదాం బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు సి.ఆర్.పి లు పాల్గొన్నారు.




## అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరికలు

తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి



**చిట్యాల రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బోయ రాములు, ఉయ్యాల మల్లేష్, బోయ లక్ష్మ్మయ్య, జనపాల (దుబ్బ) యాదయ్య, వసుకుల శంకర్, జనపాల రాంబాబు, వడ్డేపల్లి ప్రభాకర్, మర్రి విజయ్ లు చైర్మన్ అమిత్ రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలితాలను క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సమాచారం తెలుసుకో.. సేవలు అందుకో!!

### ఒక్క క్లిక్.. అరచేతిలోనే వైద్య సేవల వివరాలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రేషన్ కార్డు కలిగిన వారికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందిస్తోంది. ఇటీవల ఈ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. ప్రస్తుతం 1,835 రకాల వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇకపై ఏ ఆసుపత్రుల్లో ఈ సేవలు లభిస్తాయి? తాము అర్హులా కాదా? అన్న సందేహాలకు పూర్తి సమాధానం ఒక్క క్లిక్‌తో దొరుకుతుంది. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన కొత్త సదుపాయంతో ఈ సమాచారం ఇంటి దగ్గరే తెలుసుకోవచ్చు.

### మరీ.. ఎలా తెలుసుకోవాలి?

డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఆరోగ్యశ్రీ. తెలంగాణ. జీవోవీ. ఇన్ (www.aarogyasri. telangana.gov.in) ఓపెన్ చేయాలి. ఆరోగ్యశ్రీ వెబ్ పేజీ తెరుచుకోగానే కార్డ్ సెర్చ్ అనే దగ్గర రేషన్ కార్డు నంబరు నమోదు చేయాలి. వెంటనే అక్కడ తెరపై ఆరోగ్యశ్రీ సేవలకు అర్హులా? కదా? అనే విషయాలు కనిపిస్తాయి. మనం ఎంచుకున్న ప్రదేశంలో ఏయే వైద్యశాలలో ఎటువంటి సేవలకు ఉచితంగా పరీక్షలు జరుపుకోవచ్చో తెలుసుకోవడానికి హాస్పిటల్ సెర్చ్ క్లిక్ చేయాలి. పక్కనే జియోగ్రఫీ, స్పెషాలిటీ, లొకాలిటీ అనే మూడు ఎంపికలు కనిపిస్తాయి. అవసరమైన చోట క్లిక్ చేస్తే.. కావాల్సిన జిల్లా, ప్రాంతం వారీగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల జాబితా, అందించే వైద్య సేవలు, చిరునామాలు, ఆరోగ్యమిత్రల పేర్లు, మొబైల్ నంబర్లు స్పష్టంగా అందుబాటులోకి వస్తాయి. ఇంకా సందేహాలు ఉంటే నేరుగా ఆరోగ్యమిత్రలను సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

## జనగామ జిల్లాను సర్వాయి పాపన్న జిల్లాగా మార్చాలి



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 18** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం సురేష్ గౌడ్ మాట్లాడుతూ బహుజనవాదం అనేది నేడు పుట్టింది కాదు 12 మందితో మొదలై 12 వేల మంది మందితో సైన్యాన్ని నిర్మించుకున్న గొప్ప బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, అన్ని కులాలను కలుపుకొని విదేశీ ముస్లింల పరిపాలన వ్యతిరేకించి బహుజన రాజ్యం తేవడానికి 350 సంవత్సరాల క్రితమే కృషి చేసిన గొప్ప యోధుడు పాపన్న. పేదరికంలో తాళ్ళు ఎక్కే వృత్తిలో పుట్టినప్పటికీ గోల్కొండ రాజ్యాన్ని ఏలే స్థితికి వచ్చిన పాపన్న గౌడ్ సంకల్పం చాలా గొప్పది, ట్యాంక్ బండి మీద పాపన్న విగ్రహం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ట చేయించడం హర్షనీయం,జిల్లా కేంద్రాలలో కూడా పాపన్న వారోత్సవాలు నిర్వహించడానికి బహుజనులు గౌడ సంఘం నాయకులు , అందరూ కృషి చేయాలిఅన్నారు,

## మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం మేళా కార్యక్రమం



**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 18** నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం మేళా కార్యక్రమంలో పాల్గొన్న.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభాస్యన సామగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుందనీ అన్నారు, ఉపాధ్యాయులు మేళాను నిర్వహించడం గొప్ప విషయమన్నారు,అనంతరం ఉపాధ్యాయుల ప్రదర్శనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మున్సిపాలిటీ చైర్పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి మేకల నాగయ్య, ఉపాధ్యాయుల సిబ్బంది, కేతేపల్లి ఎంఈఓ ఏ,రాజేంద్ర ప్రసాద్, నకిరేకల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్, రాజశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చామల శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న,వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్.....!!



ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 18 నల్గొండ జిల్లా నకిరేకల్ చందుపట్ల గ్రామానికి చెందిన యానాల ఉమా శ్రీనివాస్ రెడ్డి, కుమారుడైన శ్రీకాంత్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, వంటపాక శ్రీకాంత్, నరేష్, నక్షత్ర, సతీష్, రాజశేఖర్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వీధి కుక్కల వల్ల ప్రజలు పడుతున్న బాధలను తొలగించాలి

**మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రటరీల దృష్టికి తీసుకువెళ్లినా పట్టింపు శూన్యం ..**
**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 18 :** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కల కారణంగా ప్రజలు పడుతున్న బాధలను తొలగించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీపక్షాన పలువురు నాయకులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా దాదాపుగా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేయడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారన్నారు. పలు ప్రాంతాల్లో వీధి కుక్కలు రోడ్లపై వెళ్తున్న వారిపై దాడి చేయడంతో గాయాలపాలై ఆసుపత్రులకు చికిత్స కోసం వెళ్లడంతో పాటు పేగులు బయటికి వచ్చేలా ప్రజలను కరుస్తున్న నేపథ్యంలో తీవ్ర భయాందోళ నలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు మున్సిపాలిటీలో కమిషనర్ల కు, గ్రామ పంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే నాధుడే కరువై ప్రజలు భయాందోళన మధ్య జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కలు బడికి పోయే విద్యార్థుల పట్ల వీధి గుండాల లాగా దాడి చేస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయనీ, కనీసం వీధి కుక్కలను నివారించడంలో విఫలమైన జిల్లా యంత్రాంగం యాంటీ రాబిస్ ఇంజక్షన్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస నిలువలు ఉంచకపోవడం శోచనీయన్నారు. ఇప్పటికే వీధి కుక్కలు కరిచి పేగులు బయటికి వచ్చేలా కరిచిన ఘటన జిల్లావ్యాప్తంగా జరుగుతున్నప్పటికీ అధికారుల స్పందించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వీధి కుక్కల కారణంగా ప్రజలు గాయాల పాలు కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వీధి కుక్కల నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది అనేకమంది పేద ప్రజలు ముక్కుపచ్చలారని చిన్నారులు వీధి కుక్కలకు బలైతుంటే సర్కారు చోద్యం చూస్తుందని అన్నారు. వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయడంలో గాని వీధి కుక్కలు తరలించడంలో గాని అధికారులు ఎలాంటి చొరవ చూపడం లేదని అన్నారు వీధి కుక్కలకు ప్రత్యేకంగా మున్సిపల్ ఆధ్వర్యంలో ఊరి బయట ఒక షెడ్డు ఏర్పాటు చేసి పట్టణంలో జీవిస్తున్న కుక్కలన్నిటిని ఒక దగ్గరికి పోగుచేసి ప్రభుత్వమే కుక్కలను సాదాలని కోరుతున్నామన్నారు. ముఖ్యంగా నల్లగొండ పట్టణంలోని 13 వ వార్డు గిరిక బాయిగూడెం చెందిన పందుల శ్రీదేవి ఇంటి ముందు ఉండగా వీధి కుక్క విపరీతంగా దాడి చేసి పేగులు బయటికి వచ్చేలాగా దాడి చేశాయన్నారు. మలకపేట యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆమెకు అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వ భరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగం రామ్మోహన్, లోడంగి గోవర్ధన్ , నల్గొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి, నాయకులు దొడ్డి రమేష్, గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, కందుల లక్ష్మయ్య, మాతంగి అమర్, వీరమల్ల భాస్కర్, యాదయ్య, రాజు యాదవ్, నరసింహ, రాజిరెడ్డి, పిన్నపురెడ్డి సైదిరెడ్డి, పెరిక యాదయ్య, మహేష్, వెంకటేశ్వర్లు, ముబాషిర్, శ్రీనివాస్, రమేష్, యాదగిరి, పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**



**నల్గొండ టౌన్ ఆగస్టు 18, ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాలలో ఆరు నెలల నుండి మూడు సంవత్సరాలు మరియు గర్భిణీ బాలింతలు పౌష్టికాహారం తీసుకునే సందర్భంగా పోశం ట్రాకర్ యాప్ లో కొత్తగా ఫేస్ క్యాప్చర్ సిస్టం ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించే సమయం లో ఫేస్ క్యాప్చర్ వన్ టైం పాస్వర్డ్ యొక్క ధ్రువీకరణతో ఆధార్ నెంబర్ అనుసంధానించబడిన మొబైల్ నెంబర్ కు పంపుతారు ఏ ఇతర కారణాల వలన నమోదు కానీ ఎడల పౌష్టికాహారం అందించే లిస్టు నుండి పేర్లు తొలగించ బడుతాయి. దీనితో పోషకాహారం అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ విధానం ద్వారా సరైన నెట్వర్క్ లేక నమోదు కాలేకపోతే పోషకాహారం అందకుండా పోతుందని అన్నారు. ఆ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకే ఆన్లైన్ యాప్ ఉండేలా చర్యలు చేపట్టాలని అంగన్వాడీ రిపోర్టింగ్ డిజిటలైజేషన్ సిస్టం అమలుకు ముందు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో కంప్యూటర్, ల్యాప్టాప్, 5జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఫోన్లు అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉచిత వైఫై కనెక్షన్ లేదా డేటాకు తగిన మొత్తం డబ్బులు చెల్లించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం ఆధార్ ధ్రువీకరణ ఎఫ్ ఆర్ ఎస్ తో సంబంధం లేకుండా లబ్ధిదారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా ఐసిడిఎస్ ను ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా స్థానంలో కార్పొరేట్లకు జోక్యం కల్పిస్తూ విద్యార్థులకు సైన్స్ కాకుండా మూఢనమ్మకాలను పెంచే పోషించే విధంగా ఈ విద్యా విధానంలో మార్పులు చేశారని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం చట్టం ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్య ద్వారా రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించడం అన్యాయమని అన్నారు. ఇది ఐసిడిఎస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు పేద ప్రజలకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుందని అన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో అంగన్వాడీలకు కనీస వేతనం 18000 ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు ఆయనకు లక్ష రూపాయలు చెల్లించాలని సామాజిక భద్రతా పెన్షన్ అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు పై అంశాల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం అక్టోబర్ రెండు నాటికి 50 సంవత్సరాలు పూర్తవుతున్న అంగన్వాడీ వ్యవస్థ స్కీం వర్కర్ గా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, కార్యదర్శి బొందు పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, జిల్లా నాయకులు మణెమ్మ, ప్రమీల, సరిత దాడి అరుణ, పద్మ, లతీఫా, జ్యోతి, చంద్రమ్మ, లలిత, ఫాతిమా, శోభ విజయ నీలిమ మరియమ్మ లక్ష్మీ స్వప్న, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, లకపక రాజు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ కు ఎంజీయూ బాటని విద్యార్థులు

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 18 :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ వృక్ష శాస్త్ర పిజి విద్యార్థులు కాకతీయ విశ్వవిద్యాలయ వేదికగా జరగనున్న తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ 2025 లో "ఎవల్యూషన్ ఆఫ్ యాంటీ మైక్రోబియల్ పొటెన్షియల్ ఆఫ్ బ్లాక్ టర్మరిక్ రైసోమ్ ఎక్స్ట్రాక్ట్ " అనే అంశంపై తాము చేసిన పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నట్లు అధ్యాపకులు డా. శ్రావ్య తెలిపారు. దేశంలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల నుండి పరిశోధకులు సైన్స్ కాంగ్రెస్ వేదికగా తమ పరిశోధనలను పరిచయం చేయనున్నారు. పీజీ విద్యార్థులు తమ ప్రాజెక్టు లో భాగంగా ఎన్నుకున్న పరిశోధన సైన్స్ కాంగ్రెస్ లో సమర్పణకు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. అందులో పాలు పంచుకున్న భాగస్వాములైన సాంబశివరావు, మోనిక, గీత, నవనీత, త్రివేణి, స్వప్న, రవళిక లను అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్ డా కె. ప్రేమ్ సాగర్, విభాగ అధిపతులు, బిఓఎస్ లు అభినందించారు.

## నల్లగొండ వార్త

# బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలి..

**ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోలీస్ గ్రీవెన్స్ డే..**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 18:** వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 38 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# విద్యార్థులు చదువుతో పాటు మొక్కలు నాటాలి




**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఆగస్టు 18:** విద్యార్థులు చదువుతోపాటు, మొక్కలు నాటడం శ్రమదానం, పరిశుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, అందరికీ మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు చదువు ఒక్కటే మార్గం అని, ముందే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. చదువుతోపాటు, మొక్కలు నాటడం, శ్రమదానం చేయటం, పరిశుభ్రత కార్యక్రమాలు వంటివి విద్యార్థి దశ నుండి చేపట్టాలని, ఇలాంటి కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని అన్నారు. జిల్లాలో వనమహోత్సవం కింద పెద్ద ఎత్తున మొక్కలను నాటుతున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ,ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

బీబీనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త

:బీబీనగర్ పట్టణ కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. రైల్వే ట్రాక్ బీబీనగర్ పట్టణ కేంద్రంను రెండుగా విభజిస్తున్నదని, దీంతో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ఇతర మార్కెట్ అవసరాల కోసం రైల్వే స్టేషన్ లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ద్వారా ప్రయాణం చేయవలసి వస్తున్నదని వినతి పత్రంలో పేర్కొన్నారు ఫుటోవర్ బ్రిడ్జి ఉపయోగించుకోవడంలో ప్రజలు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైల్వే టికెట్ చెకింగ్ అధికారులు స్క్వాడ్ వచ్చినప్పుడు ప్రజలకు ఫైన్లు వేస్తున్నారని తెలిపారు. వాహనదారులు పాత పట్టణం నుండి కొత్త పట్టణం వైపు ప్రయాణించాలంటే సుమారు రెండు కిలోమీటర్ల దూరం రంగాపురం వద్ద ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ద్వారా ప్రయాణం చేయాల్సి వస్తున్నదని తెలిపారు. బైపాస్ రోడ్డు నుండి గాని బ్రాహ్మణపల్లి రోడ్డు నుండి గాని వృద్ధులు, విద్యార్థులు సొంత వాహనం లేని వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి ప్రయాణికులు గ్రామాన్ని



చేరుకోవాలంటే కాలినడకన రెండు కిలోమీటర్ల చుట్టూ తిరిగి చేరుకోవాల్సి వస్తుందని, పాత కొత్త గ్రామానికి మధ్య రైల్వే అండర్ బ్రిడ్జి లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. పాత కొత్త పట్టణాలను మధ్య ఏర్పడుతున్న అసౌకర్యాల నేపథ్యంలో అనువైన అనువైన చోట రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు ప్రభుత్వానికి తగిన సిఫార్సులు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్ ముదిరాజ్, బిఆర్ యస్ సీనియర్ నాయకు చెంగ ల్ వెంకట కిషన్ రావు, మల్లగారి శ్రీనివాస్, అమృతం శివ కుమార్, గుంటుపల్లి లక్ష్మీ ్మనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, దేవరుప్పల పృథ్వీరాజ్, మహమ్మద్ మిట్టు, పేరబోయిన నరేష్, పొట్ట అంజి, మరి శ్రీకాంత్, ఉడుత మహేష్, గోర్కంటి శివకుమార్, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు



బీబీనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త:

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో దంచి కొట్టిన జోరువనులకు మండల వ్యాప్తంగా వాగులు వంకలు చెరువులు ఉప్పంగి ప్రవహిస్తున్నాయి. మండల వ్యాప్తంగా పలు చెరువులు అలుగులు పోస్తూ మత్తడి దుంకుతున్నాయి. జంట నగరాల్లో కురిసిన వర్షాలతో మూసి పరవళ్ళు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. బీబీనగర్ పోచంపల్లి మండలాలను కలిపి రుద్రవెల్లి జూలూరు మూసి వంతెన పై నుండి నీరు ఉధృతంగా ప్రవహించడంతో ఈ దారి ఉండ రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. మూసి వంతెన రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ఆ మార్గం గుండా ప్రయాణాలను నిలిపివేశారు. ఎగువన కురిసిన వర్షాలతో శామీర్ పేట నుండి వచ్చే చిన్ని వాగు పూర్తిగా జలకలను తలపిస్తూ, ఆ వాగు నుండి ఉధృతంగా నీరు ప్రవహించడంతో బీబీనగర్ మండల కేంద్రానికి సమీపంలో గల పోలీస్ స్టేషన్ సమీపంలో గల చిన్నేటి వాగు గుండా జాతీయ రహదారిపై గల సర్వీస్ రోడ్డు పై నుండి ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఇరువైపులా సర్వీస్ రోడ్ల పైనుండి ప్రయాణాలను నిలిపివేస్తూ బారికేడ్లలను ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని రాయపాడు తండా వద్దగల చిన్నిటి వాగు పై ఉన్న వంతెన పైనుండి నీరు ఉధృతంగా ప్రకటించడంతో ఆ మార్గం గుండా రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రి సమీపంలో వర్షపునీరు రోడ్డుపై నిలిచి ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షి స్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు. మండల పరిధిలోని పలుచెరువులు కుంటలు అలుగులు పోయడంతో పెద్ద ఎత్తున నీరు బీబీనగర్ పెద్ద చెరువులోకి చేరుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న కొద్దిరోజుల్లోనే బీబీనగర్ పెద్ద చెరువు అలుగు పోస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. వర్షాలు కొంచెం ఆలస్యమైనప్పటికిని ఇప్పుడు కురుస్తున్న వర్షాలతో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. ఈ సంవత్సరం ఇప్పుడు కురుస్తున్న వర్షాలతో రైతులు చేసిన పంటలకు ఎలాంటి ఇబ్బందులు ఉండాలని రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ తెలిపారు.

## గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

రామన్నపేట, ఆగస్టు18 ప్రభాతవాక్తల్లుగీత

కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని సోమవారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న ఒక గొప్ప ప్రజా వీరుడని 1650 సంవత్సరంలో ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించిన పాపన్న కులం, మతం అనే తేడాలు లేకుండా సామాన్య ప్రజల అభ్యున్నతకు పదివేల మందితో ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని పెత్తందారుల పాలకుల అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన బహుజన నాయకుడని కొనియాడారు. అదే విధంగా గీత వృత్తి చేసుకుంటున్న గీత కార్మికులకు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు పూర్తిగా అందడం లేదని, వెంటనే సేఫ్టీ మోకులు అందించాలని, తాడిచెట్టు పై నుండి



పడి మరణించిన వారికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందించాలని, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కూనూరు మల్లేశం, మండల కోశాధికారి మునికుంట్ల లెనిన్, పల్లె సత్యం, తొ లుపునూరి శ్రీనివాస్, కల్లూరి జంగయ్య, భావండ్లపల్లి సత్యం, ఎర్ర శేఖర్, వడ్లకొండ నరసింహ, గుండాల అంజయ్య, గిరుకల రమేష్, గోపగోని ధర్మరాజు, కూనూరు వెంకటేశం, కూనూరు నరేష్, అంతటి సత్తయ్య, బోయపల్లి శ్రీను, బాలగోని శ్రీను, వీరమల్ల నవీన్, ఆకిటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల రమణమ్మ మృతికి సంతాపం

ఆత్మకూరు(ఎం), ఆగస్ట్ 18 ప్రభాతవార్త:

మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి నానమ్మ కొప్పుల రమణమ్మ సోమవారం మృతి చెందింది. వారి మృతికి చింతిస్తూ మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి ప్రగడ సానిభూతి తెలియజేస్తూ ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, స్థానిక మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, ఆత్మకూరు మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, సోలిపురం అరుణ, ఉపేందర్ రెడ్డి, లగ్గాని రమేష్ గౌడ్, తిరుమల్ రెడ్డి, ప్రతికంఠం శాంతన్ రాజు, చుంచు నాగరాజు, గజ్జెల్లి శంకర్, ఎండి అజీముద్దీన్, గజ్జెల్లి మహేష్, బిఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సత్కారం

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్ ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ అవార్డును స్వీకరించిన సందర్భంగా సోమ వారం మైనార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవలు అందించి అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి.రహీం షరీఫ్, యుసుఫ్ ఖాన్, అడ్డు, అర్షద్, వాజిద్ అలీ ఖాన్, జుబెర్ ఫరూక్, తబరేష్, హైమద్, షరీఫ్ తదితరులున్నారు.




## ఆలయ అభివృద్ధికి మెట్టు సోదరుల ఆర్థిక సహాయం

బీబీనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త:



మండలంలోని నెమరగోముల గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి సోదరులు రూ. 50,116 ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా గ్రామంలోని పలువురు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆలయం లో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మూడు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంకూరి నాగరాజు, సంకూరి కృష్ణ, పాలకూర జంగయ్య, సంకూరి బాలయ్య, ఆముదాల చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 18 ప్రభాతవార్త:



బడుగు, బలహీన వర్గాల ప్రజలను వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయ మని గౌడ సంఘం అధ్యక్షులు సూదగాని మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కూరెళ్ళ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 365వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూడలిలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి సూదగాని మల్లేష్ గౌడ్ స్థానికులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సూదగాని మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర జాంగిర్ గౌడ్, మెంబర్స్ ఎరుకల సోమయ్య గౌడ్, బూరుగు నరసింహ గౌడ్, ఎరుకల సత్తయ్య గౌడ్, కప్పల వెంకటయ్య గౌడ్, సంఘం నాయకులు ఎరుకల స్వామి గౌడ్, సుదగాని శ్రీహరి గౌడ్, కప్పల బాలరాజ్ గౌడ్, బుర్ర వెంకటయ్య గౌడ్, సుదగాని లక్ష ్మయ్య గౌడ్, ఎరుకల రవి గౌడ్, తోరుపునూరు ఉప్పలయ్య గౌడ్, సుదగాని రమేష్ గౌడ్, కోరకొప్పుల మహేష్ గౌడ్, బూరుగు శంకరయ్య గౌడ్, శీలం వెంకటేష్ గౌడ్, బూరుగు నరసింహ గౌడ్, ఎరుకల యాదయ్య గౌడ్, పొన్నం రాజమల్లు గౌడ్, గుండు సత్తయ్య గౌడ్, గనగాని యాదయ్య గౌడ్, రంగు రమేష్ గౌడ్, గనగాని ముత్యాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 18 ప్రభాతవార్త:

మండలంలో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బిక్కేరు వాగులో వరద నీరు చేరడంతో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. సోమవారం మండల కేంద్రంతో పాటు కొరటికల్, మొరిపిరాల, రాయిపల్లి, కామనిగూడెం, రహీం ఖాన్ పేట, పోతిరెడ్డిపల్లి గ్రామాలలోని బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# రియల్ ఎస్టేట్ మీడియేటర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం

*మిర్యాలగూడ. ఆగస్టు 18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ప్రాంత రియల్ ఎస్టేట్ మీడియేటర్లకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా యూనియన్ ముందుకు సాగనుందని మిర్యాలగూడ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి నరసయ్య తెలిపారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు టీఎన్ ఆర్ గార్డెన్ లో యూనియన్ ప్రెసిడెంట్ గా తాళ్లపల్లి నరసయ్యను, ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడారు. తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర యూనియన్ కు అనుబంధంగా మిర్యాలగూడ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ యూనియన్ ఏర్పడిందని చెప్పారు. మిర్యాలగూడ తో పాటు ఇతర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసేందుకు, సమస్యలు వస్తే పరిష్కరించుకునేందుకు ఏజెంట్లకు రాష్ట్ర, జిల్లా నాయకత్వం అందుబాటులోకి రానుందని చెప్పారు. యూనియన్ లో చేరిన మీడియేటర్లందరికీ ఐడీ కార్డుతో పాటు ఇన్సూరెన్స్ పాలసీని అందిస్తామన్నారు. మిర్యాలగూడ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా జయరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా లింగంపల్లి చిరంజీవి, ఉపాధ్యక్షులుగా



నీలం ఆంజనేయులు, దేశి రామ్ నాయక్, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులుగా పోగుల యాదయ్య గౌడ్, పసుపులేటి శ్రీనివాస్, కోశాధికారులుగా మర్రి ఆనంద్, పులి శ్రీనివాస్, విజయ్ కుమార్, మాధవరెడ్డి, కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా తునికి పాటి రాము, కొండేటి శ్రీనివాస్, బండి వెంకటేశ్వర్లు, లింగయ్య గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు చెప్పారు. ఏజెంట్లకు భరోసాగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యుగంధర్. డీవీకే సుబ్బారావు. సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పనిచేయాలి

*మిర్యాలగూడ. ఆగస్టు 18 ప్రభాతవార్త:*

బడుగు, బలహీన వర్గాల హక్కుల కొరకు పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో నేటి యువత పనిచేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్)అన్నారు. పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగలాయిల కాలంలో నిమ్న కులంలో జన్మించి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మహారాష్ట్రలో చత్రపతి శివాజీ మాదిరిగా తెలంగాణలో మొగలాయిలకు ఎదురు తిరిగిన వీరుడు పాపాన్న గౌడ్ అని అయినప్పటికీ చరిత్రలో వారికి అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరమన్నారు. ఆ మహనీయుని ఘనతను భావితరాలకు చెప్పాల్సిన బాధ్యత మన అందరిపై ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధీరావత స్కైలాబ్ నాయక్. మండల కాంగ్రెస్



అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్. తాజా మాజీ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి. గోదాల జానకి రామ్ రెడ్డి.నాయకులు పెద్ది శ్రీనివాస్ గౌడ్. ఐల వెంకన్న గౌడ్. పోల గాని వెంకటేష్. గుండు నరేందర్ గౌడ్. వెంకన్న. బోడ పాండు గౌడ్. గుండు శ్రీరాములు గౌడ్.డాక్టర్ రాజు. బాసానిగిరి. దుర్గయ్య తదితరులున్నారు.

## బేస్ బాల్ జిల్లా మహిళా జట్టుకి తృతీయ స్థానం

*మిర్యాలగూడ. ఆగస్టు 18 ప్రభాతవార్త*

ఈనెల 16, 17,18 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలోని ఎల్ బీ స్టేడియంలో జరిగిన సీనియర్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నల్లగొండ జిల్లా మహిళా జట్టు తృతీయ స్థానం సాధించినట్లు నల్లగొండ జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు అమరావతి సైదులు, ప్రధాన కార్యదర్శి కోచ్ చిర్ర మల్లేష్ యాదవ్ లు సోమవారం తెలిపారు. తొలి మ్యాచ్ నుండే దూకుడుగా ఆడి చక్కటి అటతీరు ప్రదర్శించిన క్రీడా కారులు రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి గెలుచుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. బేస్ బాల్ బెస్ట్ పిచ్చర్ గా సంగీత ఎంపికై నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా జట్టు పై 03



13 స్కోర్ తో నల్లగొండ జిల్లా మహిళ జట్టు 3వ స్థానం సాధించడం జరిగిందన్నారు. విజేతలని బేస్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్వేత, బేస్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ చిన్ని కృష్ణ, నల్లగొండ జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు పాశం నరసింహారెడ్డిలు అభినందనలు తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వార్ పాపన్న జయంతి

*తిరుమలగిరి ఆగస్టు 18 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మృత్యుంజయ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బహుజనులకు రావలసిన రాజ్యాధికారం దక్కాలంటే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు బాల్తా శ్రీనివాస్ , సీనియర్ తెలుగు అధ్యాపకులు గుండగాని శ్రీనివాస్ మరియు అధ్యాపక అధ్యాపకేతరులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిశాలలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

*తిరుమలగిరి ఆగస్టు 18 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమలగిరి మండల బ్లాక్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య గౌడ్ హాజరై ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఎంతో మహనీయుడని ఆయన అడుగుజాడలో ప్రతి ఒక్క బీసీ నాయకుడు నడవాలని ఆయన అన్నారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి గౌడు ముందుకు రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్ శాగంటి రాములు సోసైటీ అధ్యక్షులు దుపటి రాములు తొండ సోసైటీ అధ్యక్షులు కునూరు నాగమళ్ళు వెలిశాల గ్రామ గౌడ్ సన్ఘం నాయకులు. రవ్వలడ్డు, పల్లె కృష్ణ ఆకుల వీరయ్య గౌడ్ ఆకుల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తొండ గ్రామాన్ని సందర్శించిన సూర్యాపేట ఆర్డీఓ

*తిరుమలగిరి ఆగస్టు 18 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ఈ మధ్య కాలంలో వర్షాలు అధికంగా రావడంతో వర్షపు నీరుకు ఇండ్లలోకి నీళ్లు చేరి నిత్య వసర సరుకులు తడిచాయి ఆ పరిసర పరిస ర ప్రాంతాలను సూర్యపేట జిల్లా కలెక్టర్ పరిశీలించి యుద్ధ ప్రాదిక పాదన పనులను తొందర్లో పూర్తి చేయాలని ఆదేశించారు రెండు రోజులపాటు తిరుమలగిరి రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో అన్నదానంతోపాటు వారానికి సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు అనంతరం ఆదివారం రాత్రి మరల భారీ వర్షం రావడంతో మరల ఏమైనా నీళ్లు కి వచ్చాయని సూర్యాపేట రెవిన్యూ డివిజనల్ అధికారి వేణుమాధవరావు సోమవారం భారీ వర్షం వలన ఇండ్ల లోకి నీరు చేరిన వారి ఇండ్లను తహసీల్దార్ హరిప్రసాద్ తో కలిసి సందర్శించారు మరియు హైవే పై జరుగుచున్న బ్రిడ్జి పనులను పరిశీలించి వరద నీరు ఇండ్ల లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్ పక్కన ట్రెంచ్ కొట్టి మట్టి పోయాలని హైవే అధికారులను ఆదేశించారు ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్, ఆర్ఐ జార్జిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాకుబ్ రెడ్డి పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త



## బహుజన సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

*మాడుగులపల్లి, ఆగస్టు 18ప్రభాతవార్త*

బహుజన సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, బహుజన రాజ్యం కోసం, రాజరిక వ్యవస్థ నిర్మూలన కోసం, జాగిర్దారి వ్యవస్థ నిర్మూలన కోసం, పోరాడిన గొప్ప వీరుడు, తెలంగాణ పౌరుషాన్ని పునికి పుచ్చుకొన్న గొప్ప వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహన్ని గత సంవత్సరం పాముల పాడు గ్రామంలో ఏర్పాటు చేసి ఘనంగా జయంతి ఉత్సవాలు జరిపిన వారు, తిరిగి సంవత్సరం వచ్చేసరికి, సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా,అటు వైపయినా చూడని విగ్రహ ఏర్పాటు కమిటీ, పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా,గ్రామం లో ఏర్పాటు చేసిన విగ్రహం ను ఎవరు పట్టించు కొక పోవడం తో,విగ్రహం పెట్టిన తొలి నాళ్ళలో హడావుడి చేసిన నాయకులు,కమిటీ సభ్యులు ఇప్పుడు ఎటు పోయారంటూ గ్రామస్తులు,అగ్రహంతో రగిలి పోయినట్లు తెలిపారు.ఇకనైనా బహుజన వీరుడు సర్దార్ పాపన్న చరిత్రను యువతకు తెలియ పరచాల్సిన వీరుల త్యాగాలను విస్మరిస్తే చరిత్ర మిమ్ములను క్షమించదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు.

## క్రమశిక్షణే విజయానికి పునాది

*మిర్యాలగూడ. ఆగస్టు 18 ప్రభాతవార్త*



క్రమశిక్షణే విజయానికి పునాది అని కె.ఎన్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి బీమార్జున రెడ్డి అన్నారు. సోమవారం 31(టి) బెటాలియన్ అధికారి సుబేదారి మేజర్ మాధవరావు ఆధ్వర్యంలో నూతన ఎన్.సి.సి క్యాడట్ ల ఎంపిక చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువత నిత్యజీవితంలో క్రమశిక్షణ అలవర్చుకొని తమ కలలను సాకారం చేసుకోవాలన్నారు. దేశభక్తి, సేవాభావం నాయకత్వ లక్షణాలను కలిగిన పౌరులను తయారు చేయడమే ఎన్.సి.సి. ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. సైనిక శిక్షణ ద్వారా రక్షణశాఖపై ఆసక్తి పెరిగి దేశసేవ చేసే అవకాశం లభిస్తుంద న్నారు. కార్యక్రమం లో కళాశాల సి.టి.ఓ డా. నరేష్, మల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దారిని పునరుద్ధరించాలి

*మాడుగులపల్లి, ఆగస్టు 18ప్రభాతవార్త*



మండలం నుంచి చెరువు పల్లి మీదుగా, కేశవా పురం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న వాగు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా తెగి రాళ్లు తెలడం తో అటు నుంచి ఆయా గ్రామాలకు వెళ్ళాలంటే అదనంగా పది కిలోమీటర్ల మేర తిరిగి వెళ్లాల్సి వస్తుందని కావున దారిని పునరుద్దరించి గ్రామస్తులను, రైతు లను ఆదుకోవాలని పరిసర ప్రాంత రైతులు అధికారులను కోరుతున్నారు.

## పేదలకు వరం సీఎంఆర్ ఎఫ్ పథకం

*మిర్యాలగూడ. ఆగస్టు 18 ప్రభాతవార్త:*

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ మంకె న చిన్న కోటిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక హౌసింగ్ బోర్డు లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాల చెందిన 25 మంది నిరుపేద లబ్ధిదారులకు రూ 7,70,000/ లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం బారిన పడిన నిరుపేదలు ఈ పథకం ని సద్వినియోగం చేసుకొని ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య సేవలు ఉంది అప్పుల పాలు కాకూడదు అనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి తాజా మాజీ సర్పంచ్ బాణావత్ లలితసక్రు నాయక్. మాలే సత్యం రెడ్డి తదితరులున్నారు.

## ప్రతి ఎకరాకు సాగు నీరందించి హుజూర్‌నగర్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తా

.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు18 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చివరి భూములకు, ఎకరాలకు నీరందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి రైతును రాజుగా మార్చే దిశగా కృషి చే స్తానని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో రూ.7.99 కోట్ల తో నిర్మించనున్న నీటిపారుదలశాఖకు చెందిన డివిజన్ 3 భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. సాగర్ కాలువల ఆ ధునీకరణతోపాటు లిఫ్ట్‌లు ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయానికి అనువైన విధంగా సాగునీరు అందేలా ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 2021 సంవత్సరం నుంచి అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్ డివిజన్ కార్యాలయానికి నూతన భవనం నిర్మించేందుకు పనులు ప్రారంభించడం జరు గుతుందన్నారు. నీటిపారుదలశాఖ అభివృద్ధిలో భాగంగా ఖాళీగా ఉన్న 1100 ఏఈ పోస్టులను, 1800 మంది లస్కర్‌లను నియమించడం జరిగిందన్నా రు. కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతంలో ఆయకట్టు అభివృద్ధి కోసం నూతన ఎత్తిపోతల పథకాలతోపాటు సాగర్ కాలువల మరమ్మతులను చేపట్టినట్లు తె లియజేశారు. పాలకీడు మండలం గుండెబోయినగూడెం వద్ద కృష్ణానదిపై జవహర్ జాన్‌పాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గుండెబోయినగూడెం, జాన్‌పాడ్, అ లింగాపురం, బొత్తలపాలెం, కోమటికుంట, గుండ్లపహాడ్, మీగడంపాడు



తండా, చెరువుతండా, రాఘవాపురం, ఎల్లాపురం, సజ్జాపురం, పాలకీడు, నాగి రెడ్డిగూడెంల పరిధిలో 10 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందిస్తున్నామన్నారు. చింతలపాలెం మండలం నక్కగూడెం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ రూ.37. 70 కోట్లతో కిష్టాపురం, చింత్రియాల, నక్కగూడెం ప్రాంతాల 3,200 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి ఎద్దడి ఉన్న వ్యవసాయ భూములకు సాగునీరు అందించి రైతుల కళ్లలో ఆనందాన్ని నింపుతున్నామన్నారు. రెండు లిఫ్ట్‌లు త్వరలోనే పూర్తవుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,ఇరిగేషన్ ఎస్‌ఈ భూషణ్‌రావు,డీఈ రామకిశ ోర్,సత్యనారా యణ,తహసిల్దార్ నాగార్జునరెడ్డి,టిఆర్‌వికెఎస్‌యూనియన్ నాయకులు పోతురాజు రమేష్‌బాబు,327 యూనియన్ నాయకులు కందిబండ వెంకటేశ్వర్లు,104 యూనియన్ నాయకులు వీరేపల్లి మధు సూదన్‌రావు,సిఐటియు నాయకులు వెంకటనారాయణ. బిసి అసోసియేషన్ నాయకులు గుండు పరుశురాములు,ఏఈలు,ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రెండవ రోజు చిన్న ముత్యాలమ్మ జాతర

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు18 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రామ దేవతలైన ముత్యాలమ్మ తల్లుల జాతర రెండవరోజు సోమవారం అశేష భక్త సమూహం మధ్య ఘనంగా జరిగింది. పట్టణంలోని మూడు ముత్యాలమ్మ గుడుల వద్ద ముత్యాలమ్మ, మద్దిరావమ్మ, అంకమ్మ తల్లులకు భక్తులు ప్రత్యేక పూజలు చేయడంతోపాటు బోనాలు స మర్పించుకున్నారు. ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో జాతర సందర్భంగా ఆలయంలో ధూప దీప నైవేద్యాలతో గ్రామ దేవతలను విశిష్టంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని మహిళ భక్తులు బోనాలతో గుడి వద్దకు నడుచుకుంటూ వచ్చి ముత్యాలమ్మకు నైవేద్యాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి అందరు చల్లగా ఉండాలని దీవించాలని ప్రార్థించారు. రెండవరోజు జాతరలో కూడా ప్రత్యేక ఆకర్షణగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లపై ప్రభలను అలంకరించి గుడి వద్ద మూడు ప్రదక్షణలు చేసిన తర్వాత రైతులు తమ పాడి పంట చల్లగా ఉండేలా దీవించాలని, దయ చూపాలని కోడిపుంజులు, మేకపోతులు బలి ఇచ్చి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో మాజీ ప్రజా ప్రతినిధులు,ఆలయ కమిటి నిర్వాహకులు,సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాలింగార్చన, గోపూజ

*మేళ్లచెరువు ఆగస్టు18 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శ్రీ స్వయంభు శివలింగమునకు మహా లింగార్చన, ఏకాదశ మహన్యాస పూర్వక



రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, గోపూజ, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యని ర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ం హారెడ్డితోపాటు ధర్మకర్తలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న 375వ జయంతి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు18 ప్రభాతవార్త*

బహుజన విప్లవ వీరుడు, ఢిల్లీ పీఠంను గడగడలాడించిన తె లుగుతేజం, గౌడజాతి ఆరాధ్యదైవం శ్రీశ్రీసర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి హుజూర్‌నగర్ పట్టణంలోని మల్లన్ననగర్‌లోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడసంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావుగౌడ్ మాట్లాడుతూ బహుజన హక్కుల గౌరవం కోసం పోరాడిన ధీశాలి సర్వా యి పాపన్నగౌడ్ అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తండు ఉపేందర్‌గౌడ్,కారింగుల చుక్కయ్యగౌడ్,గుండు రమేష్‌గౌ డ్,శ్రీనివాస్‌గౌడ్,వల్లపుదాసు సైదులుగౌడ్,బాలబోయిన నర్సింహ గౌడ్,నాయిని రాంబాబుగౌడ్,కారింగుల రవికుమార్‌గౌడ్ ,ప్రిన్సిపాల్ సాముల వెంకటరెడ్డి,పోరెడ్డి వెంకటరెడ్డి,అంగన్వాడి టీచర్ శాంతారాజ్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు ఉన్నత పాఠశాలకు మైక్ బహుకరణ

*మేళ్లచెరువు ఆగస్టు18 ప్రభాతవార్త*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 2009..2010 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలకు మైక్‌తోపాటు సంబం ధిత సౌండ్ బాక్స్‌లు బహుకరించారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ పోటీలలో గెలుపొందిన విద్యార్థులందరికీ దాత ముడెం శ్రీనివాసరెడ్డి రూ.6 వేల ఖర్చుతో బహుమతులను విద్యార్థులకు అందజేశారు. 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు రేవూరు కెనరా బ్యాంక్ మేనేజర్ మహేష్ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి,పొనగండ్ల నార పురెడ్డి,కొండా ఉపేం దర్,సత్యనారాయణప్రసాద్,శ్రీమన్నారాయణ,సునిత,శాంతి,నర్సింహారావు, మోహన్‌లాల్,రషీద్,శైలజ,రమాదేవి,శ్రీవాణి,రాజశేఖర్,శ్రీ నివాసరావు, రమేష్,పద్మతోపాటు విద్యార్థులు,స్కూల్ కమిటి సభ్యుల ు,తల్లిదండ్రులు,గ్రామపెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహం దినం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*నేరేడుచర్ల ఆగస్ట్ 18 ప్రభాతవార్త*

పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సంఘం తెలుపుమేరకు సోమవారం నేరేడుచర్ల పి ఆర్ టి యు కార్యాలయం లో సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దుకు నిరసనగా పెన్షన్ విద్రోహ దినం మహాధర్నా గోడపత్రిక పోస్టర్ ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి పి ఆర్ టి యు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి లుమాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం పిఆర్ టీ యు సంఘం నిరంతరం శాంతియుత పోరాటాన్ని కొనసాగిస్తూ అంతిమంగా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నితీసుకురావడానికి కృషి చేస్తున్నదని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ జిల్లా కార్యదర్శి ఆర్ సత్యనారాయణ జె శ్రీనివాస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు బి విజయ సీనియర్ ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం జానకి రాములు బికోజి టి రామ్మూర్తి బి శ్రీనివాస్ ఆర్ గోపా వినోద్ జి నగేష్ తదితరులు పాల్గొన్నారు

## 100 రోజుల ప్రణాళికలో పిచ్చి మొక్కల తొలగింపు

*నేరేడుచర్ల ఆగస్టు 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక లొ భాగంగా 78 వ రోజు సోమవారం 6వ వార్డులో రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు, తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి. డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు వీధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ పాపన్న జయంతి

*నేరేడుచర్ల ఆగస్టు18 ప్రభాతవార్త*

బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ ఖిల్లాపై విజయ పతాకాన్ని ఎగురవేయడమే లక్ష్యంగా తుది వరకు పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని సోమవారం నేరేడుచర్ల లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద పాపన్న చిత్రపటానికి తహసీల్దార్ సురిగి సైదులు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు కొప్పు లక్ష్మీనారాయణ, చామకూరి వీరయ్య, రాపోలు నవీన్, బొడ్డుపల్లి సుందరయ్య, ఆవుల కోటి, బుడిగ శంకర్, నాగేంద్రబాబు, నారాయణ, భరత్, ఇంతియాజ్, శివ, వెంకటేశ్వరుల తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 18 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ ఆశయ సాధనకు కృషి చేయాలని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాం గాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ది అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం 24 గంటలు వ్యవసాయానికి ఉచిత కరెంట్, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలుపుతూ అందుకు సహకరిస్తున్న విద్యుత్ ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని, ఓటు హక్కు ఉన్న విలువలను దిగజారుస్తూ అర్హులైన వారి ఓట్లను తొలగించడాన్ని ప్రశ్నిస్తూ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి కృషి చేస్తున్నారని ప్రతి ఒక్కరు రాహుల్‌గాం ధీకి మద్దతు తెలిపి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్‌ఈ ఫ్రాంక్లిన్,డీఈలు వెంకట కృష్ణయ్య,అమరబోయిన శ్రీనివా స్.ఏడీఈలు వెంకన్న,సక్రునాయక్,రామానాయక్,నాగిరెడ్డి,ఏఈలు, విద్యుత్ సిబ్బంది,యూనియన్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి : ప్రభుత్వ విప్

ఆలేరు,ఆగస్టు 18, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో తిరుగుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కట్టడాలను పరిశీలించారు.సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు పురస్కరించుకొని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు 92 మందికి మంజూరు అయ్యాయని,52 మంది ఇండ్లకు బిల్లులు కూడా తమఖాతాలో డబ్బులుజమ అయ్యాయని, లబ్ధిదారులు అందరికీ మనోధైర్యం కల్పిస్తూ ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహాయాలు అందిస్తూ పేదోడికి ప్రభుత్వ ధరలకే ఇసుక, సలాకి,సిమెంటు,ఇటుక, అందిస్తూ ఇక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి పేదడి సొంతింటి కల నెరవేర్చడం కోసం ఈ మార్నింగ్ వాక్ ద్వారా ప్రతి ఆదివారం, సోమవారం వారానికి రెండు సార్లు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆలేరు నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా తిన పూర్తి చేయడంలో ఆలేరు నియోజకవర్గం ముందు అంజలో ఉందని,కలెక్టర్,జె సి, ఆర్‌డిఓ, తహసీల్దార్, ఎంపిడిఓలకు, అధికారులను అభినందించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పశువైద్యశాలలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ఎం ఏ ఏజాజ్,గొట్టం విజేందర్‌రెడ్డి, మామిడాల నర్సింహులు,వట్టిపల్లి శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు,మాజి ఎంపీపీ గందమాల అశోక్,మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, జహంగీర్, విక్రమ్,గందమాలనవీన్,తదితరులు పాల్గొన్నారు.








# పరమ శివుడికి విశేష పూజలు

యాదగిరిగుట్ట ఆగస్టు 18 ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహ స్వామి కొండపై సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామి,అమ్మవారికి వైష్ణవ పాంచరాత్రాగమరీతిలో,శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారి శివాలయంలో స్పటికమూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ప్రధానాలయంలో సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొలిపిన అర్చకులు మూలమూర్తులను పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంక రించిన పూజారులు విష్వక్సేనుడికి తొలి పూజలు చేపట్టి సుదర్శన హోమం,నిత్యకల్యాణోత్సవం నిర్వహించారు. శివాలయంలోని ముఖమండపంలో స్పటికమూర్తులకు అర్చకులు మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు.

# ఇందిరమ్మ లబ్ది దారుల ఇండ్లను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్

యాదగిరిగుట్ట ఆగస్టు 18 ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామం లో గల నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వంగపల్లి గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని,అవి ఏఏ దశలో ఉన్నాయని యాదగిరిగుట్ట ఎంపిడిఓ నవీన్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. లెంటల్ లెవల్ వరకు పూర్తి అయి స్లాబ్ దశ వరకు పనులు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మానాన్ని పరిశీలించి ఇప్పటి వరకు బిల్లు పడిందా లేదా అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులను ఆడికి తెలుసుకొని అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హౌసింగ్ సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల అయిలయ్యతోనే ఆలేరు నియోజకవర్గం జలకళ

మోటకొండూర్ ,ఆగస్టు 18, ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తోనే ఆలేరు నియోజకవర్గం నకు జలకళ వచ్చిందని, గందమల్ల, బస్వాపురం,నవాబ్ పేట రిజవ్వాయర్ ల నుండి ఆలేరు నియోజకవర్గం లోని అన్ని చెరువు లు నింపెందుకు 90 లక్షల స్వంత నిధులు ఖర్చు చేసి కాల్వలు ఎర్పాటు చేయడంతోనే చెరువు లలో త్వరగా నీరు చేరి జల కళ వచ్చిందని మండల మాజీ జడ్ పి టి సి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్య క్షులు కోంతం మోహన్ రెడ్డి అన్నా రు. ఆయన మోటకొండూర్ చెరువు ముత్తడి పోస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గంగమ్మ తల్లికి పసుపు కుంకుమలు చల్లి కొబ్బరికాయలు కోట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఆరు గ్యారంటీలతో పాటు ఆనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల మదర్ గౌడ్, భాస్కరుని రఘునాథరాజు , గంగాపురం మల్లేష్, కంకల ఎలేందర్, భూమండ్ల శ్రీనివాస్, జూకంటి మధు, బుగ్గ కొమురయ్య, బాల్ద రామకృష్ణ, సంగు శేఖర్ రెడ్డి, వంగాల మల్లేష్ గౌడ్, పంతంగి ఉదయ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

యాదగిరిగుట్ట,ఆగస్టు18,ప్రభాతవార్త:



రాజకీయ,ఆర్థిక,సాంఘిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నను సమాజంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందు కెళ్లాలని మాజీ ఉప సర్పంచ్ గుడ్లపల్లి భరత్ గౌడ్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు అధికారికంగా యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గోల్కొండ కిల్లను పగలగొట్టి రాజుగా ఉన్న ఘనత సర్దార్ పాపన్న కె చెందుతుందని అన్నారు,ఎరుకల హెమెందర్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తు తజనగామ జిల్లా,రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించారని అందరుపాపన్న గౌడ్ అని పాపన్న దొరగా పిలిచేవారని పాపన్న తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడని అన్నారు,ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి భరత్ గౌడ్,ఎరుకల హెమెందర్ గౌడ్,కిసరి బాలరాజు, కలకుంట్ల బల్ నర్సయ్య గౌడ్,గుండ్ల వెంకటేష్ గౌడ్,గుండు నర్సింహా గౌడ్,బూడిగే సత్తయ్య గౌడ్, గుండ్లపల్లి లింగం గౌడ్,జి శ్రీరామ్ గౌడ్, సత్యం గౌడ్,ఎంఆర్ఓ. గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆలేరు పోలీసులు

ఆలేరు ఆగస్టు 18 ప్రభాతవార్త:



ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం వద్ద ఇక్కుర్తికి చెందిన వంగాల మధుసూదన్ రెడ్డి ద్విచక్ర వాహనం పై నుండి అదుపుతప్పి కింద పడ్డాడు. అటుగా వెళుతున్న ఆలేరు పోలీసు వారు చూసి తక్షణమే అతన్ని ప్రధమ చికిత్స చేసి 108 వాహనాన్ని పిలిపించి ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు పోలీసు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సైదులు, ప్రసాద్ ,నవీన్, అశోక్ ,నరేష్ పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

ఆలేరు ఆగస్టు 18 ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 350 సంవత్సరాల క్రితమే బహుజనులకు రాజ్యాధికారం కావాలని సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాన్ని కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకుపోయిందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చిందని అన్నారు గీత కార్మిక కుటుంబాల్లో పుట్టిన సర్దార్ సర్దార్ పాపన్న చాకలి మంగలి కుమ్మరి కురుమ గొల్ల దూదేకుల కుల ఐక్యం చేసి రాజులకు దొరలు భూస్వాములకు దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర ఉందని కొనియాడారు అనంతరం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గణగాని శంకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలోకి బీర్ల అయిలయ్య సమక్షంలో చేరారు ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరానని, ఐలయ్య ఒక బ్రాండ్ అని ప్రశంసించారు.ఈ కార్యక్రమం లో మొరిగాడి చంద్రశేఖర్, మహేష్,గణగాని రాము,బీజాని భాస్కర్, ముదికొండ శ్రీకాంత్,ఆలేటి అనిల్,సాగర్ రెడ్డి, కుళ్ళ సిద్దులు,నర్సింహులు, వట్టిపల్లి లక్ష్మణ్,ఎం ఎస్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

*తుంగతుర్తి. ఆగస్టు 18. ప్రభాతవార్త*

_ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘ నాయకులు అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ నాడు మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా బహుజనులందరినీ ఏకం చేసి పోరాటం చేసిన మహావీరుడని కొనియాడారు. నాడు మొఘల్ చక్రవర్తులకు వ్యతిరేకంగా సైన్యాన్ని తయారుచేసి గోల్కొండ కోటను ఆక్రమించి పరిపాలన చేసిన గొప్ప వీరుడని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నను తెలంగాణ శివాజీగా అభివర్ణించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు ,బ్రెడ్ పంపిణీ చేశారు ..అలాగే మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సర్వాయి



పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరి ,తునికి సాయిలు, గుండగాని దుర్గయ్య ,గడ్డం ఉప్పలయ్య,గుండ గాని శ్రీనివాస్, కట్ల మల్లయ్య ,తోట్ల సుధాకర్, గోపగాని రమేష్, పులుసు వెంకన్న ,దామోదర్ ,సూర్య ప్రకాష్ ,గణేష్ ,బత్తుల జలంధర్, రాము ,వెంకన్న, రమేష్ ,వర్ధిల్లి లింగయ్య , వగలగాని లింగయ్య ,వీరభద్రం, వెంకన్న ,దశరథ ,బిక్షం ,వీరన్న సందీప్ ,సుదర్శన్, శ్రీహరి ,బసవయ్య ,ఎల్లయ్య,మల్లయ్య ,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు.

*తిరుమలగిరి ఆగస్టు 18 ప్రభాతవార్త*

బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలుతిరుమలగిరి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు 14వ శతాబ్దపు ఐరోప చరిత్ర కాలంలో పాలకులు, పీడకులను ఎదిరించి పీడుతులను కాపాడటానికి కారణజన్ముడిగా వ్యవహరించిన జానపద సాహిత్యంలో సుప్రసిద్ధ ప్రధాన పాత్రగా ఉన్న రాబిన్ హుడ్ పోరాట ధీరత్వానికి ఒక నమూనగా.. చరిత్ర నిర్మాణంలో తనదైన చెరగని పాత్రను నిర్వర్తించిన ఒక మహా యోధుడు తెలంగాణ గడ్డపై జన్మించాడు. అతడే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ దాదాపు 350 ఏళ్ల క్రితమే కుల మత జాతి వర్గ బేధాలు లేని సమాజం కోసం కృషిచేసిన బహుజన పోరాటయోధుడు గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనుల అనగదొక్కుతున్న 17వ శతాబ్దంలో స్వీయ సైన్యంతో దక్కన్ పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు మహాత్మ పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు తిరుమలగిరి మండల గౌడ సంఘం నాయకులు వేడుకలుగిలకత్తుల రాము గౌడ్, కొంపెల్లి రామ్మూర్తి గౌడ్, జలగం రామచంద్రన్ గౌడ్, నాతి వీరమల్లు గౌడ్, మోడేపు వీరన్న గౌడ్, తెలంగాణ ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గిరి గౌడ్, లోడే సాయి గౌడ్, గిలకత్తుల కొమురెల్లి గౌడ్, గిలకత్తుల సంపత్ గౌడ్, జలగం వేణు గౌడ్, తిరుమలగిరి మండల అన్ని గ్రామాల గౌడ కులం సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ కోర్టులో వాటర్ కూలర్ ప్రారంభించిన జడ్జి



*తుంగతుర్తి. ఆగస్టు 18. ప్రభాతవార్త*

జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పలు ప్రాంతాల నుంచి వచ్చే న్యాయవాదులకు మంచినీటి సౌకర్యాలు లేదని అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కక్షి దారులకు సైతం మంచినీరు లేక ఇబ్బంది పడుతున్నారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సోమవారం 25 వేల రూపాయల విలువగల 80 లీటర్ల స్టోరేజ్ గల వాటర్ కూలర్ ను కోర్టుకు విరాళంగా ఇచ్చినట్లు జ్ఞాన సుందర్ తెలిపారు .గతంలో బార్ అసోసియేషన్ కోసం కుర్చీలు బల్లలు ఇవ్వడం జరిగిందని న్యాయవాదుల అవసరాల కోసం న్యాయ శాస్త్ర పుస్తకాలను సైతం అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వాటర్ కూలర్ ను కోర్టు జడ్జి మహమ్మద్ గౌస్ పాషా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అడ్వకేట్లు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

*నూతనకల్.. ఆగస్టు 18 ప్రభాతవార్త.*

.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల తోపాటు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సునీత సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శశికళ పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు



# త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని కార్యదర్శికి వినతి

*నాగారం ఆగస్టు 18 ప్రభాత వార్త*

త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని నాగారం మండల పరిధిలోని నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అ ందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తమ గ్రామానికి వచ్చే త్రాగునీటి బోరు చెరువు ఆవరణలో ఉండడం వలన ఇటీవలే కురిసిన వర్షానికి చెరువు నిండి చెరువు లో మురికి బోరులోకి వస్తుండడంతో నీరంతా కలుషితం అవుతున్నాయి అని గ్రామస్తులు తాగడానికి నీరు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు.ప్రస్తుతం వ్యవసాయ మోటార్ల వద్ద తాగునీరు తెచ్చుకుంటూ కాలం వెళ్లదిస్తున్నమని వాపోయారు.ప్రతి సంవత్సరం చెరువు నిండితే ఇదే పరిస్థితి ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురికి నీటినీ త్రాగడం వలన కలరా లాంటి సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అన్నారు.ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని త్రాగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పొర్ల పెద్దిరాజు,పొర్ల మల్లేష్,చెన్నబోయిన సైదులు,చారి,రవీందర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మోతె, ఆగస్టు 18 ప్రభాతవార్త.*

.విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోని ఉన్నత లక్ష్యాలను సాధించుకోవాలని మండల విద్యాధికారి గోపాల్ రావు అన్నారు సోమవారం మండల పరిధిలోని తుమ్మ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ స్థానం నిలిచిన విద్యార్థిని ఉబ్బపల్లి భవ్యశ్రీ కి నగదు ప్రోత్సాహం 10,016 అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాదానం మహా దానం అన్న సూక్తిని పాటిస్తూ అన్నారుగూడెం కు చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు ఉన్నాం సత్యనారాయణ ప్రతి ఏడాది మండల స్థాయిలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదును అందించడం అభినందనీయమని అన్నారు వచ్చే విద్యా సంవత్సరం కూడా తుమ్మగూడెం విద్యార్థులు మండల స్థాయిలో అగ్రస్థానం నిలవాలన్నారు దాత ఉన్నం సత్యనారాయణ మాట్లాడుతూ విద్యారంగంలో మూడు దశాబ్దాలను పైగా పనిచేసే విద్యా రంగ పై మమకారంతో పేద ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామస్వామి మోహన్ రావు, లక్షీ ్మకాంతరెడ్డి ఉపాధ్యాయులు ఎం సత్యనారాయణ, ప్రదీప్ , హమాద్, సైదులు, నాగేశ్వరరావు, జాన్,రేణుకా,అన్నారు.



## సూర్యాపేట వార్త



# 5లక్ష ల ఎల్ ఓ సి అందజేత

*తిరుమలగిరి ఆగస్టు 18 ప్రభాతవార్త*



ఇటీవల ఐల నరసమ్మ అనారోగ్యం బారిన పడి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం కొరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరియు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం తిరుమలగిరి మండల పరిధి తాటిపాముల గ్రామానికి చెందిన ఐల నరసమ్మ కొన్ని నెలల అనారోగ్యంతో బాధపడుతున్నాడు కావున సోమవారం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఎల్ఓసి ఐదు లక్షల రూపాయలు చెక్కు ఆందజేయడం జరిగింది,అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా నిలుస్తున్నా సీఎం రేవంత్ రెడ్డికి సహాకరించిన కోల రమేష్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి ఆగస్టు 18 ప్రభాతవార్త.*

పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని జడ్పీహెచ్ఎస్ తిరుమలగిరి ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ , పీఆర్ టి యు టీఎస్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కసిరెడ్డి అశోక రెడ్డి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ తిరుమలగిరి నందు మహా ధర్నా పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగ , ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె. ఉపేంద్ర , బి ఆర్ టి యు టీఎస్ సీనియర్ సభ్యులు ఎన్. వెంకట్రామనర్సయ్య , ఎండి. అసిఫ్ అలీ , కె. సత్తి రెడ్డి , జి. దుర్గాప్రసాద్ , విజయ లక్షి ్మ , భానుప్రియ , ఆర్. యాదగిరి , జె. నరేష్ , టి. గిరి , రాధిక తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ ల మండల అధ్యక్షుడిగా కన్నెబోయిన లింగయ్య

*నాగారం ఆగస్టు 18 ప్రభాత వార్త*



నాగారం మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా నాగారం గ్రామానికి చెందిన కన్నెబోయిన లింగయ్య నుఉపాధ్యక్షులు గా ఎర్ర పుష్పాంజలి నీ కార్యదర్శి గుండగాని వినిత ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కమిటి సభ్యులు విరాలను తహసిల్దార్ కిషోర్ శర్మకు అందజేశారు.అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.రేషన్ డీలర్ల సంఘం యొక్క సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శైలజ మాధవి నాగమల్లయ్య నరేష్ సూరయ్య సత్యనారాయణ రజిత దేవకమ్మ లక్షి ్మ మట్టమ్మ లింగారెడ్డి ఏకలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

*.తుంగతుర్తి. ఆగస్టు 18. ప్రభాత వార్త*

కర్నూల్ జిల్లా వనపర్తిలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొంతమంది దుండగులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు . సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూగతం లో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం వల్లనే మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతున్నాయని. వనపర్తి సంఘటన లో పాల్గొన్న దుండగులును వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకుంటే మరోసారి ఇలాంటి ఘటనలు జరగవని అన్నారు. .




## ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తంగడపల్లి రోడ్డు చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించిన ఘనత సర్దార్ పాపన్నగౌడ్‌కే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. చౌటుప్పల్ గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేశం, సంఘం నాయకులు పబ్బు రాజుగౌడ్, బత్తుల శ్రీశైలంగౌడ్, తోర్పునూరి మల్లేశం, గిర్కాటి నిరంజన్‌గౌడ్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, చెవ్వగోని వెంకటేశం, ఊడుగు మల్లేశం, బొంగు జంగయ్య, బత్తుల విప్లవ్‌కుమార్, మునుకుంట్ల సత్యనారాయణ, సందగళ్ల సతీష్, సుర్వి నర్సింహా, బొడిగె బాలక్రిష్ణ,



ఉప్కాగుల రమేష్, టి.బాబు, కాసుల వెంకటేశం, ఊడుగు ఇస్తారి, వర్కాల ఇస్తారి, మునుకుంట్ల జంగయ్య, శ్రీను, రవి, లింగస్వామి, నాగరాజు, లింగస్వామి, మహేష్, మామిడి శివకుమార్, పబ్బు శ్రీకాంత్, నర్సింహా, కిరణ్, బాలరాజు, భాను, మహేష్, కె.శ్రీకాంత్ తదితరులున్నారు. అదే విధంగా పాపన్నగౌడ్ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ఆవుల ఏసుదాసు, చిలువేరు శ్రీశైలం, వీరమల్ల యదయ్య, చెరుకు లింగస్వామి, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

*చౌటుప్పల్, ఆగస్టు 18 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని విద్యానగర్‌లో ఆధునాతనంగా నిర్మించిన వాసవి మెటర్నిటి ఆస్పత్రిని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనతి కాలంలో ఆధునిక వైద్య సేవలు అందించి ప్రజా ఆదరణ పొందిన డా॥సూరపల్లి ఉమామహేశ్వరీని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలు అందించి ప్రజా ఆదరణ పొందాలన్నారు. ఈ



కార్యక్రమంలో రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ఆస్పత్రి ఎండి.వర్కాల బాలసుబ్రమాణ్యం, డా॥వర్కాల పాండురంగం, శ్రీనివాస ప్రసాద్, వెంకటేశ్వరరావు, నాయకులు ఆవుల యేసుదాసు, చింతల సాయిలు, సిలివేరు శ్రీశైలం, ఎండి.ఎజాజ్, చఇంతల సుధాకర్‌రెడ్డి, పోలోజు శ్రీనివాసచారి, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని అందించే పుస్తకాలే నిజమైన స్నేహితులు

*చౌటుప్పల్, ఆగస్టు 18 ప్రభాతవార్త*

నేటి సమాజంలో విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే పుస్తకాలే నిజమైన స్నేహితులని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లో నవ చేతన సంచార పుసనతకాలయాన్ని ఆయన సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార పుస్తకాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంతో మంది మేధావులు, నిపుణులు తమ మేధస్సును మధనం చేసి చరించిన



పుస్తకాలను చదవడం వల్ల విజ్ఞానం, పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంచార పుస్తకాలయ ఇంచార్జీ తలారి లక్ష్మయ్య, సిబ్బంది ప్రభాకర్, యాదయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ యాదవ్, బోయ మంకులు, వెంకటేశం తదితరులున్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

*భువనగిరి ,ఆగస్టు 18ప్రభాతవార్త:*

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 36 అర్జీలను, జిల్లా కలెక్టర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి తో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 23,జిల్లా పంచాయతీ 4, జిల్లా శిశు సంక్షేమ శాఖ 4, మున్సిపాలిటీ, విద్యా,డి ఆర్



డి ఓ,లీడ్ బ్యాంక్, ఎంప్లాయిమెంట్ శాఖలకు ఒక్కొకటి చొప్పున అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వర్షాలకు గొర్రెల మేకల పెంపకం దారులు జాగ్రత్తగా ఉండాలి

*బీబీనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త*

:ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గొర్రెల మేకల పెంపకం దారులు జాగ్రత్తగా ఉండాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ సూచించారు. మండలంలోని పలువురు గొర్రెల మేకల పెంపకం దారులను సోమవారం కలిసి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని ఈ నేపథ్యంలో వర్షాలకు వాగులు, చెరువులు పొంగి పొర్లుతుంటాయని తెలిపారు. గొర్రెల మేకల పెంపకం దారులు అడవిలో ఉన్న కరెంటు స్తంభాల దగ్గర దూరంగా ఉండాలని, గాలి వచ్చినప్పుడు పెద్ద చెట్ల కింద, తాటి చెట్ల కింద ఉండరాదని తెలిపారు. కాళీ మైదానంలోనే గొర్రెలను మేకలను మేపాలని, గాలివాన దుమారం సమయాల్లో కరెంటు వైర్ కింద ఉండకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరులు సోము జంగయ్య, బర్ల మల్లేష్ యాదవ్, దబ్బికారి రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.



## శిధిలా వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను ఇండ్లను గుర్తించి ఇండ్లను ఖాళీ చేపించాలి

*.సూర్యాపేట , ఆగస్ట్ 18 ప్రభాతవార్త*

:కలెక్టరేట్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో, మున్సిపాల్టీలలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు నిర్వహించాలని అలాగే నీటి ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనిఅన్నారు.ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 26 దరఖాస్తులు,ఎంపిడిఓ లకి 9,మున్సిపల్ కమిషనర్లకి 5,ఎంప్లాయి మెంట్ అధికారికి 5,మిగిలిన 17 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 62 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని వాటిని వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డి ఆర్ డిఎ పిడి వివి అప్పారావు,డి ఎఫ్ ఒ సతీష్ కుమార్,డి పి ఒ యాదగిరి,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,సి పి ఒ కిషన్, సంక్షేమ అధికారిదయానంద రాణి, శ్రీనివాస్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*చౌటుప్పల్, ఆగస్టు 18 ప్రభాతవార్త*



ఆపద సమయాల్లో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరప్రసాదమని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, నియోజకవర్గ ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్‌లు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన చెక్కులను సోమవారం లక్కారంలోని క్యాంపు కార్యాలయంలో ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహాలతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. తంగడపల్లికి చెందిన బొల్లమోని కుమార్‌కు రూ. 31 వేలు, దేశగోని స్వప్నకు రూ.21500లు, పీపల్‌పహాడ్‌కు చెందిన నందగిరి ప్రశాంతికి రూ.60 వేలు, ఎనగంటి తండాకు చెందిన కరంటోతు శ్రీనుకు రూ.40 వేలు, ఎస్.లింగోటంకు చెందిన ఉప్పు రాములకు రూ.36 వేలు, ఆరెగూడెంకు పిసాటి మనిషాకు రూ.14500లు, రెడ్డిబావికి చెందిన నందగిరి జ్యోతికి రూ. 60 వేలు, మున్సిపాలిటీకి చెందిన బొమ్మగాని రమ్యకు రూ.28 వేలు, అంతటి మధుచరణ్‌కు రూ.11 వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎండి.ఖయ్యూం, బొంగు జంగయ్యగౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, కొండూరి వెంకన్న, సందగళ్ల సతీష్, పబ్బు శ్రీకాంత్, చెన్నగోని అంజయ్య, వీరమల్ల సత్తయ్య, చామకూర రాజయ్య, యాదయ్య, వెంకటేశం, ఊదరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సేవలు మరువలేనివి

*చౌటుప్పల్, ఆగస్టు 18 ప్రభాతవార్త*

భారత దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన విరోచిత పోరాటాన్ని నేటి యువతకు ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యామ్‌సుందర్ ముదిరాజ్‌లు అన్నారు. దండు మల్కాపురంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ బ్రిటీష్ వారితో పోరాడేందుకు ఆజాద్ హింద్ పౌజ్‌ను ఏర్పాటు చేసి ఎంతో మంది యువతను సైనికులను తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మహేష్, కంచర్ల మధుసూదన్, దౌడి రాజు, ఎల్లంకి దిలీప్, ఈద్దుల హరిప్రసాద్, పబ్బు శ్రీనివాస్, మస్తాన్, మల్కాజిగిరి గిరి, ఇంద్రసేన, కేశవ్, శ్రీకాంత్, విజయ్, శివ, వంశీ, శ్రీకాంత్, సాయి, నవీన్, తిరుమల్, సాయి, ఉజ్వల్ తదితరులున్నారు.

## బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న

*పెన్ పహాడ్, ఆగస్టు 18( ప్రభాత వార్త )*

బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మండల కేంద్రంలోని ముత్యాలమ్మ చెరువు కట్ట వద్ద మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు పొడి శెట్టి సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగు బిడ్డ యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నకి జయంతి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు.జయంతి సందర్భంగా ఆయన స్మృతులు స్మరించుకోవడం అవసరమన్నారు. తాటికొండ నుంచి ప్రారంభమైన పాపన్న ప్రస్థానం ఆనాటి నల్లగొండ బోనగిరి సర్కార్ నేడు జనగాం జిల్లా ఖిలాసపురంలో నిర్మించి కోటను కేంద్రంగా చేసుకొని తెలంగాణ అంతా విస్తరించింది క్రి:శ 1708లో వరంగల్ కోటను భువనగిరి కోటలను ఆక్రమించాడు క్రీస్తు 1709 ఆరంభంలో గోల్కొండ కోటను జయించాడు సుమారు 30 సంవత్సరాలు పాలన చేశాడు ప్రజలందరి చేత సర్దార్ అనిపించుకున్నాడు పాపన్న నిర్మించుకున్న కోటాలో సర్వాయిపేట



తాటికొండ ఖిలాష్ పురం ఆక్రమించిన కోటలను వరంగల్ కోట బోనగిరి కోట లాంటివి నేటికీ సజీవ సాక్షి గా మన కండ్ల ముందు కనిపిస్తున్నాయి అన్నారు. అలాంటి యుద్ధవీరుల చరిత్ర తెలుసుకోవడం భావితరాలకు అందించడం అవసరమన్నారు. మండల కేంద్రంలో సర్కార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోడ సైదులు బోడ పరుశురాములు మామిడి వెంకన్న చిన్నగాని రాంబాబు మామిడి సైదులు నాగయ్య నాగ శంకర్ గుండు బక్కయ్య పెరగని సైదులు కొండ సుధాకర్ మల్లయ్య విజయ్ లు పాల్గొన్నారు

## సూర్యాపేటలో మల్లు స్వరాజ్యం విగ్రహం పెట్టాలి

*.సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 18, ప్రభాత వార్త:*

తొలి దశ ఉద్యమంలో చాలా పోరాటాలు చేసిన మల్లు స్వరాజ్యం విగ్రహం పెట్టాలని జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహావీర్ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు సూర్యాపేటలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలకు మల్లు స్వరాజ్యం పేరు పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పోరాటాల గడ్డ సూర్యాపేట జిల్లా కు నన్ను జాగృతి జిల్లా అధ్యక్షురాలు గా చేసిన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. సూర్యాపేటలో ఉన్న అన్ని సమస్యల మీద పోరాటం చేయడానికి జాగృతి ముందుంటుందని తెలిపారు. రోడ్ల సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటిని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. దేశంలో ఎక్కువ పంట దిగుబడి వచ్చేది కేవలం తెలంగాణ రాష్ట్రంలోనేనని అలాంటి ఈ రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని వారి కావలసిన సౌకర్యాలను



కల్పించాలని కోరారు. కాలేజీలలో కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ త్వరగా అందేటట్టు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను తెలిపారు. సూర్యాపేటలో వైద్యం కల్తి జరుగుతుందని సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరలో మండల, జిల్లాస్థాయిలో జాగృతి నాయకుల ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి సీనియర్ రాష్ట్ర నాయకులు సయ్యద్ సలీం, సైదిరెడ్డి, ఉమారాణి, సాయి గౌడు, సంజీవ్ నాయక్, దిలీప్ ప్రజాపతి, నకిరేకల్ చిరంజీవి, అఖిల్, అభి, నరేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల క్లబ్ లు ఏర్పాటు చేసి, అంశాలపై అవగాహన కల్పించాలి

*సూర్యాపేట ,ఆగస్టు18 ప్రభాతవార్త:*

బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబివి ల నందు బాలికల క్లబ్ లు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని ,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్ నందు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ రోజు 78 శాతం మాత్రమే హాజరు కావటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంవత్సరంలో అత్యధికంగా క్యాజువల్ లీవ్స్ ఉపయోగించిన వారి వివరాలు,అనథరైజ్డ్ గైర్హాజరీ అలాగే దీర్ఘకాలిక సెలవు పై ఉన్న ఉపాధ్యాయుల వివరాలు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఎఫ్ ఎల్ ఎన్,ఎల్ఐపి, 100 శాతం విద్యార్థులు చదవడం, వ్రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడం ఆగస్టు 31 వరకు పూర్తిగా,సాధించాలన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు లక్ష్యాన్ని చేరుకున్నది అవగాహన చేసుకోవడం కోసం మండల విద్యాధికారులు మానిటరింగ్ అధికారులు పాఠశాలలను సందర్శించి నివేదికను సిద్ధం చేయాలని కోరారు. 9,10 తరగతులకు ప్రత్యేక తరగతులను ఈ వారంలోనే ప్రారంభించాల్సిందిగా ఆదేశించారు. ఉన్నత పాఠశాల స్థాయి సబ్జెక్టు వారి ఉపాధ్యాయులతో విడివిడిగా వారం రోజులపాటు సమీక్ష సమావేశాలు 21 ఆగస్టు నుండి నెల చివరి వరకు నిర్వహించనున్నారు. 11,12 తరగతులకి చెందిన ఆసక్తి ఉన్న విద్యార్థులకి నీట్, ఐ ఐ టి ల ప్రవేశ పరీక్షలపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు.గత సంవత్సరం ఎల్ ఐ పి, సి సి ఈ ఫలితాల వివరాలను పాఠశాలల వారీగా నివేదిక ఇవ్వాలని తెలిపారు. రెసిడెన్సీ యల్ పాఠశాల విద్యార్థినిలకి ప్రతి ఒక్కరి హెల్త్ చెకప్ రెగ్యులర్ గా నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని, ఈ నెల చివరి నాటికి నూతనంగా నిర్మించే భవిత కేంద్రాల యొక్క బేస్ మెంట్ లెవల్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.డి ఈ ఒ అశోక్,కో ఆర్డినేటర్లు జనార్దన్, శ్రవణ్ కుమార్, రాంబాబు, పూలమ్మ అధికారులు సిబ్బంది తదితరులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## హాస్పిటల్ ముందు నిలిచిన నీరు బయటకు వెళ్లేలా చర్యలు

*మోతె, ఆగస్టు 18 (ప్రభాతవార్త):*

గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు వర్షపు నీరు నిలిచిపోవడంతో రోగులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన అధికారులు వెంటనే స్పందించారు. ఆసుపత్రి వద్ద నీరు బయటకు వెళ్లేలా జెసిపి సహాయంతో మట్టి తొలగించి డ్రైనేజ్ మార్గాన్ని శుభ్రం చేశారు.దీంతో ఆసుపత్రి ముందు నిల్వ నీరు బయటకు వెళ్లి రోగులకు, ప్రజలకు సౌకర్యం కలిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి సంపత్, సర్వేయర్ కాజా, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఎగ్జిబిట్ల ప్రదర్శన

*మిర్యాలగూడ ఆగస్టు 18 ప్రభాతవార్త*



మిర్యాలగూమండల స్థాయి టి. ఎల్. ఎం. మేళ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల హైస్కూల్లో నిర్వహించారు. మేళా ను మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎల్ఎం మేళతో చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత నైపుణ్యం పెంపొందించవచ్చు అన్నారు. మండలంలోని 60 పాఠశాలల నుండి 75 టిఎల్ ఎం ఎగ్జిబిట్లు మెటీరియల్ తీసుకొని రావడం జరిగింద న్నారు. జిల్లాకు 10 ఉత్తమ టి ఎల్ ఎం లను ప్రదర్శనకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ మంగ్యా నాయక్, వివిధ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఇతర ప్రధానోపాధ్యాయులు మంగళ, వెంకటరెడ్డి, రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*నూతనకల్.. ఆగస్టు 18 ప్రభాతవార్త*

..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పూలమాలవేసి కేక్ కట్ చేశారు అనంతరం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బండపల్లి సాగర్ బూడిద మల్లయ్య బండపల్లి శీను అనంతుల వెంకన్న మొగుళ్ల వెంకన్న బండపల్లి యాదగిరి సురేందర్ మల్లయ్య రమేష్ చంద్రు ప్రసాద్ మహేష్ శ్రీరాములు వెంకటేష్ అశోక్ లింగయ్య ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతత వాతావరణంలో పండుగ జరపాలి

*తిరుమలగిరి ఆగస్టు 18 ప్రభాతవార్త*



వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, నిమజ్జనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా జాగ్రత్తలు పాటించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తిరుమలగిరి పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలం కేంద్రంలోని ఆర్ వి ఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన గణేష్ ఉత్సవాల అవగాహన సదాస్సు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను మండలంలో కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునే సాంప్రదాయాన్ని అలాగే కొనసాగించాలని కోరారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠ నుంచి నిమజ్జనం పూర్తయ్యేంత వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండపాలు ఏర్పాటు చేసుకునే సమ యంలో ముందుగా స్థలం యజమాని అనుమతి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతు లను నమ్మొద్దని, ఏ చిన్న సమస్య ఉన్నా, పోలీసులకు వాట్సాప్ ద్వారా సమాచారం అదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని చెప్పారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు బాధ్యతతో వ్యవహరిం చాలని చెప్పారు. వివిధ శాఖల అధికారులతో అనుమతులు తీసుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలుగ కుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు తహసిల్దార్ హరిప్రసాద్ డిప్యూటీ తహసిల్దార్ జాన్ మహమ్మద్ సానిటరీ సెక్రటరీ వార్డ్ ఆఫీసర్ పంగా శోభ మండల విద్యుత్ అధికారి సంపత్ రమేష్ జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు కందుకూరు అంబేద్కర్ వివిధ గ్రామాలకు చెందిన వినాయక నిర్వాహకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

*మోతె ఆగస్టు 18 ప్రభాత వార్త.*




.సెప్టెంబర్ 1న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరగబోయే సిపిఎస్ రద్దు మహాధర్నాను విజయవంతం చేయాలని పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు ఊట్కూరు వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఎస్ ధర్నా పోస్టర్ ను తహసిల్దార్ వెంకన్న , పిఆర్టియు నాయకులు తో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి లక్కపాక ప్రవీణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోపగాని గిరి గౌడ్, సూపరింటెంట్ విజయ కుమారి, సీనియర్ అసిస్టెంట్ సుజీత్ కుమార్, ఉపాధ్యాయులు నవీన్,నాగయ్య ,నాగిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# యూరియాను వ్యవసాయేతర పనులకు వాడితే చర్యలు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఆగస్టు 18**




యూరియాను వ్యవసాయేతర పనులకు వాడితు చర్యలు తప్పవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో యూరియా, ఇతర ఎరువుల లభ్యత, నియంత్రణలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి, ఇతర అధికారులతో సమీక్షి స్తూ యూరియాను వ్యవసాయేతర పనులకు వాడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా వ్యవసాయానికి కాకుండా పరిశ్రమలు, ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టకుండా పోలీస్ ,రెవిన్యూ ,ఇతర అధికారులు,సిబ్బందితో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. యూరియా కొరతను అధిగమించేందుకు రైతులు ఒక పంట కాలంలో నానో యూరియాను వినియోగించాలని, నానో యూరియా వల్ల మంచి ఫలితాలను పొందవచ్చుని, ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఈ సంవత్సరం ముందుగానే వర్షాలు ప్రారంభం కావడం, కేంద్రం నుండి యూరియా సకాలంలో రాకపోవడం, అంతర్జాతీయ సమస్యల కారణంగా యూరియాకు కొరత ఏర్పడిందని అన్నారు. జింకు, డీఏపీ వంటి యూరియా ధరలు ఎక్కువగా ఉండటం, యూరియా ధర తక్కువగా ఉండడం వల్ల రైతులు యూరియాను ఎక్కువగా వాడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రైతుబంధు తదితర అన్ని సౌకర్యాలను ముందే కల్పించడం జరుగుతున్నదని, యూరియా వల్ల చెడ్డ పేరు రావడానికి వీల్లేదని తెలిపారు. రానున్న 15 రోజులు జిల్లా కలెక్టర్లు యూరియా సరఫరా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎట్టి పరిస్థితిలో సమస్యలు రాకుండా చూసుకోవాలని, ఉన్న యూరియాను ఎక్కడ అవసరమో అక్కడ సరఫరా చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని, అంతేకాక రైతులు యూరియాను ఎక్కువ వాడకుండా ఎంత మోతాదులో వాడాలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఆగస్టు నెల మొత్తం జిల్లా కలెక్టర్లు పూర్తిగా మనసుపెట్టి పని చేయాలని, ఎట్టి పరిస్థితులలో యూరియా ఇతర అవసరాలకు వాడకూడదని, ప్రత్యేకించి పరిశ్రమలలో యూరియా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లు ,ఎస్పీ లపై ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రఘునందన్ రావులు యూరియా పరిస్థితి పై జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



## బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలి

### ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోలీస్ గ్రీవెన్స్ డే..

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 18:**

వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 38 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# రైతులకు అగ్రికల్చర్ సైంటిస్టులు, ఆఫీసర్లు అవగాహన కల్పిస్తున్నాం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 18:**



యూరియా తో పాటు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించేందుకు రైతులకు అగ్రికల్చర్ సైంటిస్టులు, ఆఫీసర్లు అవగాహన కల్పిస్తున్నారని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి తెలిపారు. లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుందని, పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని చెప్పారు. మార్కెట్లో రిటైల్ డీలర్లు , సహకార సంఘాల వద్ద ఈ యూరియా అందుబాటులో ఉందని,లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుందని, పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా, డీఏపీ గానీ వాడాలని, పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నట్లు తెలిపారు. పత్తి, కంది వంటి పంటలకు దుక్కుల సమయంలోనే సాధారణ యూరియా వాడి, తర్వాత నానో యూరియా స్ప్రే చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.నానో యూరియా చిన్న డబ్బాల్లో ఉంటుంది కాబట్టి ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు. వివిధ కంపెనీకి చెందిన నానో యూరియా మార్కెట్‌లో రిటైల్ డీలర్లు మరియు సహకార సంఘాల వద్ద అందుబాటులో ఉంది. యూరియా బస్తా రేటు రూ.270 కాగా, అర లీటర్ నానో యూరియా రూ.225కు లభిస్తుంది. ఇది ఎకరం పంటకు సరిపోతుంది. ఐదేండ్ల కింద 94 రకాల పంటలపై 11 వేల ఫీల్డ్ ట్రయల్స్ ద్వారా నానో యూరియాను పరీక్షి ంచారు.దీని వాడడం వల్ల సాధారణ యూరియాతో పోలిస్తే 8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చినట్టు తేలింది. తెలంగాణ జయశంకర్ అగ్రికల్చర్వర్సిటీ, ఐకార్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ స్టడీల్లోనూ ఇవే ఫలితాలు వచ్చాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా నానో యూరియాను 1985లో ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్‌లో చేర్చింది.నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25 నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించి ఎలా స్ప్రే చేయాలో ప్రాక్టికల్‌గా చూపిస్తున్నారు. ఆయా కార్యక్రమాల ఫలితంగా రైతులు క్రమంగా నానో యూరియా వైపు మొగ్గు చూపుతున్నారు.కాలుష్యాన్ని తగ్గించి.. దిగుబడిని పెంచుతుంది45 కిలోల యూరియా బస్తాకు 500 ఎంఎల్ నానో యూరియా సమానం. రేటు కూడా దాదాపు సమానమే. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది.

అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా 8 శాతం వరకు దిగుబడి పెంచుతుందని అధ్యయనాలు చెప్తున్నాయి. అన్ని రకాల పంటలకు నానో యూరియా వాడుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు పేర్కొంటున్నారు... మంచి దిగుబడి వస్తుందినానో యూరియా వాడకంతో వరి, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారు నానో యూరియాను మొక్కలు బాగా గ్రహించడంతో ఫలితాలు వెంటనే కనిపిస్తున్నాయి.ఇప్పటివరకు జిల్లాలో రైతులు 24000 లీటర్ల నానో యూరియా కొనుగోలు చేసి వాడినారు, ఇంకా నలభై వేల లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉంది.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

**భువనగిరి ,ఆగస్టు 18ప్రభాతవార్త:**



ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 36 అర్జీలను, జిల్లా కలెక్టర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి తో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 23,జిల్లా పంచాయతీ 4, జిల్లా శిశు సంక్షేమ శాఖ 4, మున్సిపాలిటీ, విద్యా,డి ఆర్ డి ఓ,లీడ్ బ్యాంక్, ఎంప్లాయిమెంట్ శాఖలకు ఒక్కొకటి చొప్పున ఆర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో మహా ధర్నా పోస్టర్ ఆవిష్కణ

*˘భువనగిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త*

: పి ఆర్ టి యు టి ఎస్ యాదాద్రిభువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ హైదరాబాద్ లో జరిగే సిపిఎస్ విద్రోహనం మహాధర్నా పోస్టర్ ను సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగాజేఏసీ చైర్మన్ మందాడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ పథకం ఉద్యోగుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతోందని, పాత పింఛన్ పద్ధతి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్రాలు సిపిఎస్ రద్దు దిశగా ముందడుగు వేసిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వమూ ఉద్యోగుల హక్కులను కాపాడేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.సిపిఎస్ అంతమయ్యే వరకు పోరాటం ఆగదు" అనే నినాదాన్ని పునరుద్ఘాటిస్తూ, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ ఏకమై పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 1 మహా ధర్నా విజయవంతం చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, పాత పింఛన్ పద్ధతి



సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ భగవత్, అడిషనల్ సెక్రటరీ జనరల్ కె.అమరేందర్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి, కోచైర్మన్ జగన్ తో పాటు జిల్లా స్థాయి నాయకుల్లో రాజాపేట మండల అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి దశమంత రెడ్డి, ఇతర మండలాధ్యక్షులు, ఉపాధ్యాయ నాయకులు , ఉద్యోగ మిత్రులు హాజరయ్యారు.

## దంచికొట్టిట్టిన వానలు జిల్లాలో ప్రవహిస్తున్న వాగులు

*భువనగిరి, ఆగస్టు 18ప్రభాతవార్త:*

అదివారం రాత్రి వరుణ దేవుడు కరుణించి వర్షాలు దంచి కొట్టడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి గత కొన్ని నెలలుగా వరుణ దేవుడు కరుణించకపోవడంతో వాన మబ్బుల కోసం నిరీక్షి స్తూ ఆకాశం వైపు ఎదురుచూసిన అన్నదాతలకు అదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలు అన్నదాతల ముఖాల్లో ఆనందోత్సవాలు వ్యక్తం అయ్యాయి. జూన్ మొదటి నుంచి సోమవారంవారం ఉదయం నాటికి యాదాద్రి భువనగిరి జిల్లాలో 553.1మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనటు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి ఈ నెల 7న రాత్రి కురిసిన భారీ వర్షాలతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని అత్యధికంగా ఆత్మకూరు మండలంలో 159.5 మిల్లీమీటర్లు అడ్డగూడూరు మండలంలో 132.5 మిల్లీమీటర్లు, వలిగొండ మండలంలో 116 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది వర్షాలు లేక వరి నాట్లకు సిద్ధమైన నారుమల్లు ముదురుపోవడం ఒకవైపు అయితే మరోవైపు సాగునీటి వనరులు లేక బోరు బావులు, చెరువులు కుంటలు జిల్లాలో ఎండిపోయి కరవు రక్కసి కోరల్లో కరాల నృత్యం చేశాయి . ఇదిలా ఉంటే ఆదివారం రాత్రి దంచి కొట్టిన వానలతో జిల్లా పరిధిలోని అడ్డగుడూరు, మోత్కూరు ,గుండాల ,ఆత్మకూరు మోటకొండూరు తదితర మండలాల్లోని చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నాయి. గత నాలుగైదు ఏళ్లుగా నిన్న వర్షాకాలంలో సైతం గుండాల మండలంలో సాగునీరు లేక వేలవేలపోయాయి ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో ఈ మండలంలోని వ్యవసాయ రైతంగానికి నీటి వనరులకు పెద్ద దిక్కు అయినా మరిపడిగ, మాసానిపల్లి, గుండాల, నూనెగూడెం, తుర్కలపురం ,వస్తా కొండూరు తదితర గ్రామాల్లోని చెరువులు అలుగులు పోస్తున్నాయి. మోత్కూర్ బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. వలిగొండ, బీబీనగర్ మండలాల్లోని చెరువులు, కుంటలు అలుగులు పోస్తున్నాయి. మూసినది ఉదృతంగా ప్రవహిస్తుంది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో అడ్డగూడూరు మండలంలో 164 మిల్లీమీటర్లు ,గుండాల మండలంలో 148.5 మిల్లీమీటర్లు, బొమ్మల రామ్నారమండలంలో 126.9. మిల్లీమీటర్లు, తుర్కపల్లి మండలంలో 125.3 మిల్లీమీటర్లు, ఆత్మకూరు మండలంలో 124.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*బీబీనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు, వాగుల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంలో ఉధృతంగా ప్రవహిస్తున్న చిన్నేరు నది వాగు ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లా లో ఇటీవల కురిసిన వర్షాలకి చెరువులు నిండి వాగులు పొంగి పొర్లుతున్నాయని,దీంతో కొన్ని చోట్ల రోడ్లు మూసివేయడం జరిగిందని తెలిపారు.కొంత మంది వాహనదారులు మాకు ఎం కాదు లే అని వాగులు దాటే ప్రయత్నం చేస్తున్నారని అలా చేయడం సరికాదని అన్నారు. నీటి



ప్రవాహం ఎక్కువగా ఉండడం వలన ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలు అలాంటి చర్యలకు పాల్పడవద్దని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ క్లబ్ శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు అందుకున్న శ్రీధర్ ,లక్ష్మణ్

*నేరేడుచర్ల ఆగస్టు 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల కు చెందిన పోలిశెట్టి శ్రీధర్ కొత్త లక్ష్మణ్ లు ఇంపాక్ట్ క్లబ్ శిక్షణ పూర్తి చేసుకుని సర్టిఫికెట్లను అందుకున్నారు,ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ట్రైన్ ది శిక్షణ వర్క్ షాప్ 236 బ్యాచ్ లో 32 మంది 28 రోజులపాటు ఆన్ లైన్లో శిక్షణ తీసుకున్నారు. మరో రెండు రోజులు పాటు నల్లగొండలో లో ఆఫ్ లైన్ శిక్షణ పొందగా ఇంపాక్ట్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కదం కృష్ణమూర్తి చేతుల మీదుగా సర్టిఫికెట్ల ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెడ్ బోర్డ్ మెంబర్ నూనె సుదర్శన్, రీజనల్ ప్రెసిడెంట్ కోట్ల సాయికిరణ్, నారీ సెల్ రీజనల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత, రీజినల్ ట్రెజరర్ సరిత, బిజినెస్ కోచ్ శరత్చంద్ర, గెస్ట్ స్పీకర్ సంధ్యారాం కరణం, రీజనల్ డైరెక్టర్అంజి రెడ్డి, నేరేడు చర్ల హరివిల్లు క్లబ్ ప్రెసిడెంట్ ట్రైనర్ నాగేశ్వరావు మెంటర్స్ బింగి శ్రీనివాస్ అడ్డు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## దాచారంపాఠశాలకు స్మార్ట్ టీవీ అందజేత



*నేరేడుచర్ల ఆగస్టు 18 ప్రభాతవార్త*

నేరేడుచర్లమండలం దాచారంప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన కేశి రెడ్డి బిక్షంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కేశిరెడ్డిమంగారెడ్డి స్మార్ట్ టీవీ ని సోమవారం విరాళంగా అందజేశారు.ఈ స్మార్ట్ టీవీ విరాళంగా ఇవ్వడంతో విద్యార్థులు సులభతరంగా విద్యను అభ్యసించడానికి తోడ్పడుతుందని పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ కే సైదులు, సిరికొండ హరీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య యాదవ్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకై వెళ్లి యువకుడి గల్లంతు

*వలిగొండ ఆగస్టు 18 ప్రభాతవార్త :*

మండలంలోని వెలువర్తి గ్రామంలో చేపల వేటకై వెళ్లి యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని వెలువర్తి గ్రామం చెరువులో నుండి అలుగు వరద వలిగొండ వెలువర్తి గ్రామాల మధ్య గల కాజ్ వే వద్ద పెద్ద ఎత్తున ప్రవహిస్తుంది. మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన శివరాత్రి నవీన్ అనే యువకుడుతో పాటు మరో ఇద్దరు చేపలు పట్టేందుకు రావడం జరిగింది. ఈ క్రమంలో నవీన్ చేపలు పడుతుండగా వరద ఉధృతికి కొట్టుకపోవడం జరిగింది. వెంటనే అతని మిత్రులు వెలువర్తి గ్రామస్తులకు, తమ వారికి తెలియజేయడంతో వెతకడం ప్రారంభించారు. విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక ఎస్ ఐ యుగేందర్ గౌడ్, తహసిల్దార్ దశరథ తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. వర్షం కురుస్తున్నప్పటికీ దాదాపు 3 గంటల పాటు గాలింపు చర్యలు కొనసాగిస్తూనే ఉండగా ఫైర్ సిబ్బంది సైతం సంఘటన స్థలానికి చేరుకొని సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొన్నారు. చీకటి పడినప్పటికీ పోలీస్, రెవిన్యూ, ఫైర్ సిబ్బందిచే సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. గల్లంతయిన యువకుడు శివరాత్రి వెంకన్న సాలమ్మ దంపతుల కుమారుడు. రాత్రి వేళల్లో కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ల రెమ్యునరేషన్ పై ఆవేదడబ్బులు చెల్లించాలని కలెక్టర్‌కు వినతి

*భువనగిరి, ఆగస్టు 18 (ప్రభాతవార్త)*

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా శ్రమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఇప్పటికీ తమ కష్టానికి గాను వేతనం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేతనం కోసం తిరుగుతూ విసిగి, చివరికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావును నిన్న (సోమవారం) కలిసి తమ విన్నపాన్ని అందజేశారు.ఆపరేటర్ల ప్రతినిధులు కోట నగేష్, వి. విజయ్‌కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన సర్వేలో లక్షలాది కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, ఉపాధి, కుల వివరాలను ఆన్ లైన్ చేయడం కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డామని తెలిపారు.ఒక కుటుంబానికి సంబంధించిన డేటా సేకరణకు కనీసం 20నుంచి 30 నిమిషాలు పట్టినట్లు, ఆ వివరాలను సర్వర్‌లోకి ఎక్కించడానికి మరింత సమయం వెచ్చించాల్సి వచ్చిందని వివరించారు.అయితే ఎనిమిది నెలలుగా వేతనం అందక చాలామంది అప్పులు చేసి జీవనాధారం కొనసాగించాల్సిన పరిస్థితి వచ్చిందని వేదన వ్యక్తం చేశారు.వారి సమస్యను విన్న కలెక్టర్ హనుమంతు రావు వెంటనే స్పందించారు. ఆపరేటర్ల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు

## శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 18 ప్రభాతవార్త:*

మానవ మనుగడ, సర్వజీవుల సుఖజీవనానికి వృక్ష సంపదను రక్షి ంచాలని శ్రీ సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్షి ్మ చందర్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లను మనం కాపాడితే అవి మనలను కాపాడతాయని మన పెద్దలవాక్కు అందుకే 'వృక్షో రక్షతి రక్షి తః' అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షి ంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లోడి రోహిణి, కొల్లోజు లక్షి ్మ, యాస వరలక్షి ్మ, పద్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బెల్ట్ లు ఐడీ కార్డుల పంపిణీ

*నేరేడుచర్లఆగస్టు18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించే 290 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సోమవార ంపాఠశాలప్రధానోపాధ్యాయులు బట్టు మదు బెల్ట్ లుఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, చదువుల పట్ల నిబద్ధతకు ఇవి దోహదపడతాయన్నారు, ప్రభుత్వం విద్యార్థులకు అందజేసే సౌకర్యాలను చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీరబాబు, సైదులు, రషీద్ ఖాన్, జానకిరాములు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, నాగమణి, బానుమతి, జానయ్య, యాదగిరి, బాలు, శ్రీనివాస రెడ్డి, శ్రీనివాసరావు, వినోద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

